# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 2, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి



2వ పేజీలో...



## మొఖం చాటేసిన వానలు

### తగ్గిన భూగర్భ నీటిమట్టం

### బోర్లు, బావుల నిర్మాణం చేపడుతున్న రైతులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఒక్కసారిగా వర్షాలు మొఖం చాటేశాయి. నెలరోజులుగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. జూలై నెలాఖరులో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, బావులు, ప్రాజెక్ట్‌లు నిండటంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టారు. ఆ తర్వాత వర్షాలు కురవకపోవడంతో చిరుపొట్ట దశలో ఉన్న వరిపైర్లు ఎండిపోతున్నాయి. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పూర్తి స్థాయిలో వరిపైర్లు ఎండిపోయి వరిపంటపై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు అంటున్నారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వరిసాగు చేయగా వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద వరిసాగు చేశారు. ఆ తర్వాత వర్షాలు ఊహించని విధంగా ఆగిపోవడంతో రైతులకు పాలుపోని పరిస్తితి నెలకొంది, వెదజల్లే పద్దతిలో వరినాట్లు వేసిన రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

2లో..

## ఇంకా మిస్టరీగానే దీప్తి మృతి కేసు

### పోస్టుమార్టం రిపోర్ట్‌కు మరో రెండు రోజులు..?

### పోలీసుల అదుపులో చందన, ప్రియుడు..?



కోరుట్ల, ప్రభాతవార్త: గత నెల 29న పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన బంక దీప్తి (24) మృతి చెందినా.. దీప్తి మృతి ఇంకా మిస్టరీగానే ఉంది. దీప్తి మృతి చెంది 4రోజులు గడుస్తున్నా ఈ కేసు ఇంకా దర్యాప్తులోనే ఉండడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతా శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందినా, 4రోజుల నుండి పోలీసులు మూడు నుండి నాలుగు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నప్పటికీ దీప్తి చెల్లెలు చందన, అతని ప్రియుడు ఆచూకీ దొరకపోవడంలో కొంత గందరగోళం నెలకొంది.

2 లో..

## ఖాళీ జాగా.. వేసెయ్ పాగా



### కొలనూర్‌లో ప్రభుత్వ భూమి కబ్జా

### పేదలకు కేటాయించిన భూమిలో పశువుల షెడ్లు

### జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో కబ్జా పర్వం

### పట్టించుకోని అధికారులు, పాలకవర్గం

2 లో..

కోనరావుపేట,ప్రభాతవార్త: భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జాదారులకు ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు. దానికి తోడు జిల్లా కేంద్రం కూత వేట దూరంలో ఉండడంతో గ్రామంలో ఖరీదైనా భూమిని పై పలువురి కన్నుపడింది.

## వర్కర్ ఓనర్ కావాలనేదే బీసీ చేయూత ప్రధాన అంశం

- నిరంతర ప్రక్రియ ద్వారా ప్రతి నెల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ
- లక్ష రూపాయలతో కులవృత్తులు, చేతి వృత్తులు అభివృద్ధి చెందాలి
- తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత ఉపాధి అవకాశాలు పెరిగాయి
- కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన 705 మందికి చెక్కుల పంపిణీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ప్రభాతవార్త : కనుమరుగవుతున్న కులవృత్తులు, చేతివృత్తులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం కేసిఆర్ అందిస్తున్న రూ.1లక్షలతో వర్కర్లు ఓనర్లుగా మారాలని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండలంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తుల వారికి రూ.1లక్ష ప్రభుత్వ సాయం బీసీ చేయూత పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



2లో...

# ఇంకా మిస్టరీగానే దీప్తి మృతి కేసు



**మొదటి పేజి తురువాయి..**

దీప్తి మృతి చెందిన తెల్లవారు చందన తన తమ్ముడికి వాయిస్ మేసేజ్‌లు పంపినప్పటికీ, ఆ మెసేజ్ పంపినా ఫోన్ నెంబర్ నెట్‌వర్క్ ఆధారంగా నిందితు లను పట్టుకోవడంలో పోలీసులు కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం, విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న చందన, అతని ప్రియుడు మరింత జాగ్రత్తలు పడ్డారు. దీప్తి మృతి చెందిన కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారడంతో, ఆమె మృతి విషయంలో పోలీసులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

పోలీసుల అదువులో చందన, ప్రియుడు..? దీప్తి మృతి కేసు దర్యాప్తులో భాగంగా దీప్తి చెల్లెలు చందన, అతని ప్రియున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.? పోలీసుల అదుపులో ఉన్న చందన, ఆమె ప్రియుడిని కోరుట్లకు తీసుకువస్తున్నారని, రెండు రోజుల విచారణ అనంతరం, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా దీప్తి మృతి మిస్టరీని చేధించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.?

# మొఖం చాటేసిన వానలు

**మొదటి పేజి తురువాయి..**

ఎకరానికి రూ.20 నుండి రూ.25లు పెట్టుబడి పెట్టి వరిసాగు చేయగా పొట్టదశలోఉన్న వరిపైర్లు ఎండిపోతున్నాయి. రైతులు తిరిగి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొంది. గత శతాబ్దకాలంగా ఆగస్ట్ మాసంలో ఎపుడు ఈ రకమైన పరిస్తితులు చవి చూడలేదని రైతులంటున్నారు. శ్రావణమాసంలో ఆశించిన వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండుతాయని రైతులు అనుకుంటే అందుకు భిన్నంగా పరిస్థితులు ఏర్పడటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తునా న్నరు. చిరుపొట్ట దశలోఉన్న పైర్లను ఎలాకాపాడుకోవాలో అర్థం కావడం లేదు. అప్పటికీ రూ.70వేల వరకు ఖర్చు చేసి వ వ్యవసాయ బోర్లు నిర్మిస్తున్నారు. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో బోర్లు వేసి కూడా ప్రయోజనం లేకుండా పోతుంది. బోర్ల నిర్మాణంతోపాటు విద్యుత్ మోటార్లు, పైపులైన్లు ఏర్పాటు చేయడంతో ఒకొ ్కక్క రైతుకు రూ.లక్ష50 వేల వరకు ఖర్చు వస్తుంది, దీంతో పెట్టుబడి పెరుగుతుందే తప్ప ప్రయోజనం కలగడం లేదని రైతులంటున్నారు. వర్షాలు కురిస్తే తప్ప భూగర్భ నీటి మట్టం పెరిగి పంటలు పండనున్నాయి. లేని పక్షంలో ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు బోరున విలపిసు ్తన్నారు. రైతులు మాత్రం పంటలు ఎండిపోకుండా ఉండేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వరుణదేవుడు కరుణించకపోవడంతో మరో వారంరోజులు చూసి పూర్తిస్థాయిలో ఆశలు వదులుకోనున్నారు. కొందరు రైతులు ఈ వానాకాలంలో వరిసాగు చేయలేదు. దుక్కులు దుని ్న వదిలేశారు. నాట్లు వేయాలనుకున్న సమయంలో వర్షాలు మొఖం చాటేయడంతో నష్టపోతామనే ఉద్దేశ్యంతో భూములను బీళ్లుగా ఉంచారు. కొన్ని వ్యవసాయ భూములు ఎండ వేడిమికి నెర్రెలు బారాయి. దీంతో సాగు చేయకుండా వదిలేశారు. ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటంతో పెట్టుబడి పెరిగిందే తప్ప ఫలితం కలగడం లేదు. మెట్టపైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైంది. చెరువుల్లో సైతం నీటిమట్టం తగ్గింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగర్ ఎడమకాలువ నీరు విడుదల చేసి వరిపైర్లు ఎండిపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఖాళీ జగా.. వేసేయి పగా

**మొదటి పేజి తురువాయి..**

అదే అదునుగా మొదటగా పశువుల పాకలు వేసి, క్రమేపి ఇండ్లు కట్టవచ్చనే ఆలోచనలో కబ్జాకు పాల్పడ్డారు. పలుమార్లు పాలకవర్గానికి, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారే కరువయ్యారు. లక్షల విలువ చేసే ప్రభుత్వం భూమి కబ్జాదారుల కోరల్లో చిక్కున్న కాపాడే వారే కరువయ్యారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామం జిల్లా కేంద్రం సిరిసిల్లకు కూత వేటలో ఉంటుంది. కొన్నేళ్ల క్రితం గ్రామంలో నిరుపేద బీసీ కులాల కోసం ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. అందులో కొందరు ఇళ్ల నిర్మాణం చేసుకోని నివాసం ఉంటున్నారు. కొందరికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు జారీ చేసినప్పటికి,ఇళ్ల నిర్మాణం చేసుకోవడం లేదు. కాగా మిగిలిన భూమి కబ్జా దారులు కన్ను పడింది. సర్వే నెంబర్ 718,719,720లో గల భూమిలో కొందరు నాలుగు పశువు పాకలు వేసి, యధేచ్చగా కబ్జాకు పాల్పడ్డారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణం చేసుకోలేని నిరుపేదలు ఉన్నప్పటికి, వారికి కేటాయించకుండా పశువుల పాకలు వేసి, కబ్జా చేసుకున్నారు. ఏళ్లుగా ప్రభుత్వం స్థలం కబ్జాకు గురైనప్పటికి, అధికారులు, పాలకులు చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. సొంత భూమిలోనే ఇళ్ల నిర్మాణం, షెడ్లు నిర్మించుకునేందుకు పర్మిషన్ల పేరిట ఇబ్బందులకు గురి చేసే అధికారులు, యథేచ్చగా కబ్జా చేసుకొని షెడ్లు నిర్మించుకున్నప్పటికి పట్టించుకోవడం లేదనే విరమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జాకు గురైనా భూమిని కబ్జాదారుల నుంచి విడిపించి, ఖాళీగా ఉన్న ఎకరంన్నర భూమిలో నిరుపేదలకు భూమిని కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ఉన్న భూమి కాస్త కబ్జా చేసేందుకు పలువురు ప్రయత్నాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విలువైనా భూమిని కాపాడేందుకు జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉన్న భూమి కాస్త కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతుందనీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక పంచాయితీ కార్యదర్శి మోజాయిద్దీన్‌ను వివరణ కొరగా తాను ఇక్కడ విధులు నిర్వహించక ముందు నుంచి ఆవి షెడ్లు వేసుకున్నారని అన్నారు. తన దృష్టికి వచ్చినప్పటికి తాను ఏమి చేయలేని పరిస్థితి అన్నారు. కబ్జా విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.



# ట్రాఫిక్ నింబంధనలపై అవగాహన కలిగి ఉండాలి






**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ట్రాపిక్ నిబందనలపై అవగాహన కల్గియిండాలని విద్యార్ధులకు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ సూచించారు.శుక్రవారం శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ట్రాపిక్ రూల్స్,సిగ్నల్స్,సైన్‌బోర్డ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనాల చట్టాలపై ట్రాపిక్ నియమలపై అవగాహన పెంచడం లక్ష్యంగా రెండు నెలలుగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో,కళాశాలల్లో విద్యార్ధిని,విద్యార్ధులకు శిక్షణ ఇవ్వడంవ జరిగిందన్నారు. రోడ్ భద్రత నియమాలు, ట్రాపిక్ రూల్స్ పై అవగాహన కల్గియిండాలని అన్నారు.మోటరు వాహనాల చట్టంపై అవగాహన కల్గియిండాలని అన్నారు . సిరిసిల్లలో ట్రాపిక్ సిగ్నల్స్ అమలు చేయడం జరిగిందని తల్లి దండ్రులు వాటిని పాటించకుండా వెళ్లవద్దని తెలుపాలని అన్నారు. అనంతరం ట్రాపిక్ రూల్స్ పై పరీక్ష నిర్వహించి మొదటి,రెండవ, మూడవ బహుమతి అందజేశారు.ట్రాపక్ రూల్స్,పోస్టర్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, సిఐ ఉపేందర్, ట్రాపిక్ రాజు,పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్కర్ ఓనర్ కావాలనేదే
# బీసీ చేయూత ప్రధాన అంశం




**మొదటి పేజి తురువాయి..**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ . తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం కులవృత్తులకు సరైన ఆదరణ కల్పించకపోవడంతో ఉపాధి కరువై ఉన్న ఊరిని, నమ్ముకున్న వృత్తిని వదిలి పెట్టి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళి కూలీ పనులు చేసుకునే స్థితులు ఉండేవని, ఏదైనా సంస్థను ప్రారంభించాలంటే చెప్పులు అరిగేలా తిరిగిన సరైన ప్రోత్సాహం, ఆర్థిక చేయూతనందించే స్థితి లేకపోయిందని గుర్తుచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆటోమెటిక్ యంత్రాలతో వృత్తితో ఏ మాత్రం సంబంధం లేని వారు కూడా ప్రవేశించడంతో కులవృత్తుల ధ్వంసం అయ్యి క్రమంగా కనుమరుగవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నానాటికి కనుమరుగవుతూ నిరాధారణకు గురవుతున్న కులవృత్తులకు పునర్జీవనం అందిస్తూ, కులవృత్తులపై ఆదారపడ్డ వెనుకబడిన కులాల వారికి బ్యాంకు లింకేజీ, వాయిదాలు లేదా మిత్తి రూపంలో గాని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా కులవృత్తులకు చేయూతనిచ్చే కార్యక్రమం ద్వారా రూ.1లక్ష ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ రూ.1లక్ష దుర్వినియోగం కాకుండా కలెక్టర్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో దళారులు గాని, మధ్యవర్తుల ఎవరు ఉండరని, ఎక్కడైనా ఎవరైనా ఈ పథకం కొరకు డబ్బులు అడిగినా, ఇచ్చినట్లు తెలిసినా వెంటనే వారికి రద్దు చేసి అర్హుడైన మరో లబ్ధిదాడునికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి తెలిపారు. ఇది బీసీ బంధు పథకం కాదని, బీసీ కులవృత్తుల చేయూత కార్యక్రమమని, దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొంది క్లీనర్లు ఎలా ఓనర్లుగా మారారో అలాగే బీసీ చేయూతతో వర్కర్ ఓనర్ కావాలని మంత్రి ఆకాంక్షించారు. బీసీ చేయూత ఒక్కసారిగా ముగిసిపోయేది కాదని, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గృహలక్ష్మీ పథకాల లాగా నిరంతర ప్రక్రియ అని త్రపి నెల లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణలో ప్రప్రథమంగా కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి విద్యుత్ సబ్సీడీలు కూడా అందించడం జరుగుతుందన్నారు. గతంలో జిల్లాలో ఎక్కడచూసినా చెత్తకుండీలు, మురుగునీటికి సరైన మురుగు కాలువలు లేక దుర్వాసనలతో కరీంనగర్ జిల్లా ఉండేదని, పక్కనే మానేరు డ్యాం ఉన్న నీళ్ళ కోసం కొట్లాడే స్థితి కరీంనగర్‌లో ఉండేదని, కానీ ఇప్పుడు పూర్తిగా జిల్లా రూపు రేఖలే మారిపోయాయని, నగరంలో ఏ మూల చూసినా అద్భుతమైన రోడ్లతో, రాత్రిపూట జిగేల్ మనే విద్యుత్ లైట్లతో హైద్రాబాద్ తరువాత అభివృద్ధి చెందిన నగరంగా కరీంనగర్ జిల్లా నిలిచిందన్నారు. మరో సంవత్సరంలో మానేరు రివర్ ఫ్రంట్ పనులు కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత ఎక్కడ కర్ఫ్యూలు గాని, బంద్‌లు గాని లేవని, కడుపు చేతిలో పట్టుకుని వలసలు వెళ్ళే స్థితి తెలంగాణలో లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతలతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో గూగుల్ వంటి సంస్థలు తెలంగాణకు రావడం ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయన్నారు. దేశంలో తెలంగాణ గొప్ప రాష్ట్రంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కరీంనగర్ నియోజకవర్గంలోని 705 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా కలెక్టర్ డా.బీ.గోపి, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్‌ప్రకాష్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, జడ్పీటీసీలు, కార్పొరేటర్‌లు, సర్పంచ్‌లు, కో.ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సబ్బండవర్ణాల బాగు కాదు...బాగుపడింది ఒక కేసిఆర్ కుటుంబమే

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

**-కెకె సమక్షంలో పలువురు రైతులు, యువకులు కాంగ్రెస్‌లో చేరిక**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం వస్తే సబ్బండవర్ణాలు బాగుపడుతాయని భావించి ఇచ్చిన తెలంగాణలో కెసిఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడిందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామ రైతులు, యువకులు పలువురు శుక్రవారం కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల మీద జరిగిన ఉధ్యమం నేడు తెలంగాణ వచ్చాక నీళ్లు గజ్వేల్‌కు, నియామకాలు కెసిఆర్ కుటుంబానికి, నిధులు బీఆర్ఎస్ నాయకుల జేబుల్లోకి వెళ్లాయని ఎద్దేవ చేశారు. సిరిసిల్ల నియోజకవర్గ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కెటిఆర్ తొమ్మిదవ ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరును ఎందుకు పూర్తి చేయడంలేదో ప్రాంత రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని నిరుపేదలకు 5లక్షల రుణసహాయం, మహిళలకు 500కే గ్యాస్ సిలిండర్, 2లక్షల రైతుల రుణమాఫీ, అర్హులైన వారందరికి పెన్షన్లు అందచేయనున్నట్లు తెలిపారు. ఇకపోతే అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. మోసపూరితమైన బీఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మకుండా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు, దీంతో తెలంగాణ రాష్ట్రం ఇచ్చి తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీకి కృతజ్ఞతగా సోనియాగాంధీ రుణం తీర్చుకున్నట్లు అవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాజిరెడ్డి, ఆవునూరి దేవయ్య, మురళీరెడ్డి, సాయిరెడ్డి, నారాయణ, పద్మారెడ్డి, ఎల్లారెడ్డి, జనగామ బాబు, సాయిలు, చెరుకు ఎల్లయ్య, దుర్గయ్య, బాలరాజులతో పాలు పలువురు యువకులు కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువా కప్పి సాధరణంగా ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బలరాంరెడ్డి, ఎంపిటీసీ పర్శరాములు, నాయకులు ఎడబోయిన ప్రభాకర్, రామచంద్రారెడ్డి, అంజిరెడ్డి, గంగి స్వామి, సతీష్‌రెడ్డి, మేడ భాస్కర్, విఠల్‌నాయక్‌లతో పాలు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రమేష్‌బాబుకు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమష్‌బాబును చందుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం శాలువాతో సన్మానించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రమేష్‌బాబును రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రధాన సలహాదారుగా నియమించగా, వేములవాడ సంగీత నీలంలో రమేష్‌బాబును చందుర్తి సింగల్ విండో ఛైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు సిరికొండ మల్లయ్య, మార్త గంగాధర్‌లు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు మునుముందు మరిన్ని ఉన్నత పదువులు పొందాలని ఆకాంక్షించారు.

## పోషకాహారాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ ఎసిడిపిఓ సుచరిత**

చందుర్తి, ప్రభాతవార్త.



పోషకాహారాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ ఎసిపిడిపిఓ సుచరిత అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మంచి పోషకాహారాలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చందుర్తి మండలంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహర వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు సమతుల్య ఆహారం తీసుకోవాలని న్నారు. చిరు ధాన్యాలతో కూడిన ఆహార వంటలు తయారు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోషకాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపల్లి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి కళా జ్యోతి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, అన్ని గ్రామాల అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరి..

**- కిట్స్ కాలేజీ అధినేత వొడితల సతీష్‌కుమార్**


జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నేటి సమకాలిన సమాజంలో చిన్ననాటి నుండి విధ్యార్థులు వయస్సు పెరిగిన కొద్ది, చక్కటి క్రమశిక్షణతో పాటు సామాజిక స్ప్రుహను కలిగి ఉండాలని కమల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలిజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాల అధినేత, హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్ర వారం సింగాపూర్ కిట్స్ కళాశాల ప్రథమ సంవత్సరం విధ్యార్థినీ, విధ్యార్థులు, తల్లిదండ్రుల ఒరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సతీష్‌కుమార్ హజరై మాట్లాడుతూ కిట్స్ కళాశాల ఉన్నతమైన, నాణ్యమైన, సాంకతిక విద్యకు పెట్టింది పేరు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నాక్ (ఎ++) కలిగిన ఏడోవ ఇంజనీరింగ్ కళాశాల అని తెలిపారు. పార్లమెంట్ మాజీ సభ్యుడు దివంగత వొడితల (సింగపూర్) రాజేశ్వర్‌రావు మదిలో మెదిలిన ఆలోచన విధానం మేరకు గ్రామీణ ప్రాంత విధ్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ఈ కళాశాల స్థాపించడం జరిగిందని సతీష్‌కుమార్ అన్నారు. క్రమశిక్షణ కల్గిన విధ్యార్థులు మాత్రమే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ప్రతి విధ్యార్థి తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని, ఒకవేళ హాజరు శాతం తక్కువగా ఉంటే జెఎన్‌టియు హైద్రాబాద్ నిబంధనల ప్రకారం విధ్యార్థి డిటేంషన్ గురికావల్సి వస్తుందన్నారు. పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వరని సతీష్‌కుమార్ విధ్యార్థులకు గుర్తు చేసారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలకు (ఎన్‌బిఎ) నేషనల్ బోర్డు అక్రిడేషన్ గుర్తింపు ఉందని సతీష్‌కుమార్ వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కందుకూరి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్గిన ఏకైక కళాశాల కిట్స్ కాలేజీ అని ఆయన అన్నారు. గత సంవత్సరం సుమారు 350మంది విధ్యార్థులకు క్యాంపస్‌లో ఉద్యోగాలు వచ్చాయని, అంతకు ముందు 500 ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. విధ్యార్థి పరిమితమైన ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని, ప్రతి విధ్యార్థి కళాశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, డైరెక్టర్లు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ వార్డు సభ్యుడు మృతి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోడూరి వెంకట కేదారి 45 అనే మాజీ వార్డు సభ్యుడు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బంధువుల కథనం ప్రకారం మృతుడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో అంగన్‌వాడి టీచర్ మృతి

**-ఇందిరానగర్‌లో విషాదం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం ఇందిరానగర్–శాలపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాలుగా అంగన్‌వాడి ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న కోడిగూటి భాగ్యలక్ష్మి (35) గురువారం సాయంత్రం అంగన్‌వాడి కేంద్రంలో రాఖీ పండుగ సందర్భంగా చిన్నారులకు రాఖీలు కట్టిస్తున్న ఉత్సవంలో ఒక్కసారిగా విధి నిర్వహణలో గుండెపోటు రాగా భాగ్యలక్ష్మి అక్కడిక్కడే కుప్పకూలిపోయింది. ఆ వెంటనే హుటాహుటిన 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దళిత కాలనీలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలుగా మంచిపేరు తెచ్చుకున్న భాగ్యలక్ష్మి గుండెపోటుతో మృతి చెందడం పట్ల గ్రామ సర్పంచ్ కోడిగూటి శారదప్రవీణ్, ఉప సర్పంచ్ మ్యాడద విద్యాసాగర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్యలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## మరిమడ్లలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించింది. శుక్రవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాల పై అవగహన కల్పించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో ప్రచారం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, చేసే పనుల పై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్, భాస్కర్, ఎల్లయ్య, నాయిని ప్రభాకర్‌రెడ్డి, సింగం నారాయణ, ధర్మయ్య, శ్రీనివాస్, బక్కయ్య, అజీమ్, పుల్కం మల్లేశం, బాబు, జింక రాజేందర్, పరుశురాం, శంకర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కోనరావుపేట ప్రెస్ క్లబ్ సభ్యులు

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును తన నివాసం కలిశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రొక్కం దేవరెడ్డి ఆధ్యర్యంలో సభ్యులంతా ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వ సలహాదారుని నియామకమైనా సందర్భంగా ప్రెస్‌క్లబ్ తరుపున సన్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా త్వరలోనే కోనరావుపేట ప్రెస్ మిత్రులకు ప్రభుత్వం స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, విలేకర్లు మంగళగిరి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీకాంత్, మల్యాల ప్రసాద్, మందాల సంజీవ్, డప్పుల నరేష్, దేవేందర్, దుంపేల నాగరాజు, తిరుపతిరెడ్డిలు ఉన్నారు.

# ధరణి పోర్టల్, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**- ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై తహాశీల్దార్లతో సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని, జీవో 59 కింద రుసుము వసూలు, జీవో 58, 76 దరఖాస్తుల పరిశీలన, ధరణి పోర్టల్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద రుసుము వసూలు, జీవో 58, 76, దరఖాస్తుల పరిశీలన, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశాలపై జిల్లాకలెక్టరేట్‌లో ఆర్డీఓలు, తహాశీల్దార్లతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 మొదటి దశ కింద రుసుము వసూలు ప్రక్రియ, ప్రణాళిక బద్ధంగా, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుమోహన్, వి.హనుమ నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, తహాశీల్దార్లు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.



# కోరుట్ల వార్త

## త్రిశక్తి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అమ్మవారిని దర్శించుకోగా త్రిశక్తి ఆలయ అధ్యక్షుడు కటుకం గణేష్, ఆలయ అర్చకులు శివలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోరుపాక రమేష్, ఎర్ర రాజేందర్, బత్తుల శ్రీనివాస్, సుంచు రణదీర్, సాదిగే మహేష్, రాహుల్‌గౌడ్, గుంటుక నాగరాజు, దేవిలాల్, అజయ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్, కమీషనర్‌లకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల తహాశీల్దార్‌గా ఇట్యాల కిషన్, మున్సిపల్‌గా రాజేశ్వర్‌లు ఇటీవల బాధ్యతలు చేపట్టగా, వారిని బీజేపీ కౌన్సిలర్ మాడవేని నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉరుమాండ్ల బ్రహ్మం, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్లపల్లి సాగర్, బీజేవైయం ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, ఉపాధ్యక్షులు దమ్మ సంతోష్, కముటం శ్రీనివాస్, రాగంశెట్టి సాయికృష్ణ, ప్రశాంత్, సోరుపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి రాక

**-- బిఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం**

వీణవంక, ప్రభాత వార్త:

నేడు ప్రభుత్వ విప్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ, హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అభ్యర్థిగా బిఆర్ఎస్ ప్రకటన తర్వాత హుజురాబాద్ పట్టణానికి విచ్చేస్తున్నందున తలపెట్టిన ర్యాలీకి, మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, రైతులు, కార్మికులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్ళి విజయవంతం చేయాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ లు కోరారు.

## 4వ రోజు గడపగడపకు కాంగ్రెస్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కార్గిల్ చౌరస్తా నుండి శ్రీవేంకటేశ్వరాలయం వరకు 4వ రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని, ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. కేంద్రంలో మోదీ పాలనలో, రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగి పోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలుపిస్తే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి నర్సయ్య, సహాయక కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు ముజీబిద్, లక్ష్మణ్, భాస్కర్, రియాజ్, వెంకటి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని గంభీర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-20సంవత్సరంలో 23సంవత్సరాల క్రితం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. చిన్ననాటి స్మృతులను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించి తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచి కుటుంబానికి అండగా ఉంటున్నాయని బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో మంజూరైన 42లక్షల 4వేల 872ల విలువ గల, 42కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, మండలంలో 23లక్షల 2వేల 668విలువగల 23కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులతో మొత్తం రూ. 65లక్షల 7వేల 540విలువ గల 65చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతరం పట్టణంలోని సెలబ్రిటీ బ్రాండ్స్ షాప్, మా ఐకేర్ ఆప్టికల్‌ను ప్రారంభించారు. శ్రీహనుమాన్ మున్నూరు కాపు రైతు సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



ఎస్ఈఆర్‌పీ గ్రామ సంఘ అసిస్టెంట్లకు జీతాలు రూ. 5వేల నుండి రూ. 8వేల వరకు పెంపు పట్ల హర్ష ం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల సమాఖ్య మహిళా కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సంఘ అసిస్టెంట్లకు ప్రభుత్వానికి ప్రతిపాదించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్, సీఈఓ గౌతమ్ పోట్రూ, ఎస్ఈఆర్‌పీ రాష్ట్ర జేఏసీ నాయకులకు, అధికారులకు ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీఓఏ సంఘ అధ్యక్షుడు రాజేష్, ఏపీయం శంకర్, సీసీలు, ఉజ్వల మండల సమాఖ్య సిబ్బంది, ఆయా గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తమ్మెల్ల రాజు కుమారుడు తమ్మెల్ల అరవింద్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ సీనియర్ జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు పన్నాల అంజిరెడ్డి, నక్క సుధీర్, ఏలేటి పుల్లారెడ్డి, తమ్మెల్ల కృష్ణ, గంగాధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సెర్ప్ విఓఏలకు వేతనాలు పెంచినందుకు శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయంలో జిల్లా విఓఏలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెర్ప్ అడిషనల్ ప్రాజెక్టు అధికారి శ్రీకార్ సుధీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళ సాధికారత కోసం పలు పథకాలు అమలుచేస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి పట్టుబడుతున్నారని, మహిళ సంఘాలకు సంబంధించిన గ్రామ ఐక్య సంఘాల అసిస్టెంట్లకు గౌరవ వేతనాలు రూ.5000, గ్రామ సంఘం ద్వారా 3000 కలిపి మొత్తంగా 8000 వేతనాలు పెంచడం, వీరికి డ్రెస్‌కోడ్ కూడా కేటాయించడం, జీవిత భీమా సౌకర్యం కల్పించడం మంచి శుభపరిణామం అని విఓఏలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే సెర్ప్ మండల కార్యాలయంలో కూడా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం మండల విఓఏ సెర్ప్ సిబ్బంది చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సెర్ప్ అధికారులు మణికిరెడ్డి, వెంకటేషం, మల్లేశం, వనజ, మండల ఎపియం వోదెల గంగాధర్,



డియంఐయం దాస్, విఓఏల జిల్లా అధ్యక్షుడు తిరుపతి, నాయకులు డి.నారాయణ, కె.సత్యనారాయణ, జగిత్యాల మండల అధ్యక్షురాలు జక్కుల జల, పలువురు విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల అభివృద్ధికై సిఎం కెసిఆర్ కృషి

**-జగిత్యాల నియోజకవర్గంలో 98 మందికి బిసి బంధు**

**-05 మైనార్టీ లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.1.03 కోట్లు చెక్కుల పంపిణీ**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కులవృత్తులను బలోపేతం చేసే లక్ష్యంగా నిరుపేద కుటుంబాలకు బిసి బంధు పథకం ద్వారా ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రోజున స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బిసికుల వృత్తుల వారికి లక్షరూపాయల ప్రోత్సాహకంలో భాగంగా జగిత్యాల నియోజక వర్గం బిసి లబ్దిదారులు 98 మందికి, 05 మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసి, జీవో 58లో భాగంగా టిఆర్‌నగర్‌కి చెందిన 40 మంది నిరుపేదలకు, రూరల్ మండలంకి చెందిన 8 మందికి ఇళ్ల స్థలం పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపు తున్న పథకం బిసిబంధు పథకం అని 15 కులాలకు వివిధ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఈ పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. బిసిలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. జగిత్యాల నియోజక వర్గం బిసి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ నివాస స్థలం లేని వారికి నేడు ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా ఆనందదాయకమని పేదల పక్షపాతి ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. దళితులు సమాజంలో ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ప్రవేశపెట్టిన పథకం దళిత బంధు పథకంగా పేర్కొన్నారు. బిసి కుల వృత్తులు, చేతి వృత్తుల కనుమరుగు కాకుండా ఉండి వారికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కెసిఆర్ నేడు బిసిలకు ప్రోత్సాహకం అందజేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో చేనేత బంధు ద్వారా 22 వేల మగ్గాలకు నేడు 3 వేల రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఉద్యమ నాయకత్వం వహించిన వ్యక్తిగా నేడు అన్ని వర్గాలకు అండగా కెసిఆర్ భరోసా ఇస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకాలు అమలు కావడం లేదని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 ఇళ్ల నిర్మాణంలో ఎమ్మెల్యే కృషి చేశారని అన్నారు. టిడిఆర్ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే కృషితో యావర్ రోడ్డు విస్తరణ జీవో రావడం జరిగిందని, మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు. అనంతరం బిసి లబ్దిదారులకు, మైనార్టీ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహ మూర్తి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా, కమిషనర్ అనిల్, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల రాజ్యాధికార కల బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యం

**-బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష**

ఎలిగేడు,ప్రభాతవార్త : ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో నూటికి ఎనభై ఐదు శాతం ఉన్న బహుజనులను ఐక్యం చేసి రాజ్యాధికారం సాధించడమే బహుజన సమాజ్ పార్టీ లక్ష్యం అని బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉషా అన్నారు. శుక్రవారం మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో మన ఊరు మన ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ 70 ఏళ్లు పాలించిన అగ్రకుల పార్టీలు బహుజనులను ఓటు బ్యాంకుగాని చూశాయని విమర్శించారు. మన ఓటు మనమే వేసుకొని మనమే రాజ్యాధికారం సాధిద్దాం అనే నినాదంతో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ గ్రామాన ఉన్న బహుజనులను చైతన్యవంతం చేస్తుందన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన 50 మంది యువకులు బహుజన సమాజ్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. బబహుజన్ సమాజ్‌పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేశ్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాన్, పెళ్లి బాబు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నార్ల గోపాల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, కోశాధికారి ఎండి రియాజ్, ఎలిగేడు మండల అధ్యక్షుడు మారం సతీష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు బాసంపల్లి నాగేష్, కోశాధికారి దుర్గం శంకర్, మహిళా కన్వీనర్ బూస శారద, నాయకులు అల్లి రమేష్, పూరెల్ల నరేష్‌గౌడ్, ప్రసాద్, రాజేశంగౌడ్, ప్రశాంత్, మహేందర్, డివిఎఫ్ ఇన్చార్జి ఇరుగురాల సాగర్లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో పౌష్టికాహార లోపం

**- పట్టించుకోని అధికారులు స్థానిక నాయకులు**

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రభుత్వం పాఠశాలల్లో ప్రారంభం నుండి పౌష్టికాహారం అయిన కోడిగుడ్లు, రాగి జావా అందించేట్లేదని పాఠశాలలో విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకోగా వారు ఎలాంటి పౌష్టికాహారం అందడం లేదని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అని గప్పాలు కొడుతున్న నాయకులు పిల్లల బాగోగులు చూసుకోకుండానే ప్రసంగాలు ఇస్తుంటారు. అలాగే రాగిజావ కూడా అందించడం లేదని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఇతర మండలాలలో పాఠశాలలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని, జూలపల్లి మండలంకు అందించటలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పౌష్టికాహారం కోడిగుడ్లు, రాగిజావను అందించాలని కోరారు. వచ్చిన రాగి జావా ప్యాకెట్లు మూలన పడ్డాయని ప్రధానోపాధ్యాయులు పిట్టల లచ్చయ్య తెలిపారు.

# జగిత్యాల వార్త

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ తేది పొడగింపు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : తెలంగాన ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు తేది సెప్టెంబర్ 21 వరకు పొడగించినారు. చదువుకోవాలనే కోరిక గల వారికి ఓపెన్ స్కూల్ విద్యా అవకాశాన్ని కల్పిస్తుంది. వివిధ కారణాల వలన చదువుకొనసాగించబడలేని ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనిచేయు స్త్రీ పురుషులకు విద్యనందించడమే తెలంగాణ ఓపెన్ స్కూల్ ముఖ్య ఉద్దేశం, పలు వృత్తి వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు వివిధ సంఘ సభ్యులకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది సదవకాశం. కేవలం సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడును. వివరాలకు అనుమల్ల శ్యామ్ ఎఐ కో ఆర్డినేటర్ తపోవన్ హైస్కూల్ జగిత్యాల, సెల్ నెంబర్ 9849266786ను సంప్రదించగలరు.


## విశ్వహిందూ పరిషత్ జగిత్యాల శాఖ సమావేశం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త : విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ మాట్లాడుతూ వినాయక చవితి తేదిలపై ఏర్పడిన సందిగ్ధతను వివరించి వినాయక చవితి పర్వదినంను సెప్టెంబర్ 18వ తేది సోమవారం రోజున ప్రతిష్టించాలని చెప్పడం జరిగింది. ఇట్టి తేదిని వేద పండితుల నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా వినాయకుల నిమజ్జన కార్యక్రమం తేదిలు సెప్టెంబర్ 27,28గా తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి పద్మాకర్, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, జిల్లా కోశాధికారి మామిడిపెల్లి రాములు, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్, కార్యదర్శి గణపతి, నరేందర్, రాజ్, భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్ రాజు, నగర ఉపాధ్యక్షులు ముష్కరి ప్రశాంత్, అనుపురం శ్రీధర్, హనుమండ్ల శంకర్, వడ్లగట్ట భూమేష్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణ డిమాండ్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ప్రజాసేవలో నిమగ్నమై గ్రామాలభివృద్ధియే ధ్యేయంగా పనిచేసిన మాజీ సర్పంచులకు పెన్షన్ అమలు చేయాలని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌లు డిమాండ్లను పరిష్కరించాలని జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ సర్పంచులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మచ్చ నారాయణ మాట్లాడుతూ మాజీ సర్పంచులకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని, నెలకు రూ.10 వేలు పెన్షన్, హెల్త్ కార్డులు, భూమిలేని పేద మాజీ సర్పంచులకు 2 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర మాజీ సర్పంచుల సంక్షేమం కోసం రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలన్నారు. సర్పంచులు మృతి చెందితే ప్రభుత్వమే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి, 5 లక్షల ఆర్థిక సాయమందించాలని నారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా డిమాండ్లను నెరవేరే వరకు దీక్షలు కొనసాగిస్తామని చెప్పారు. దీక్షల్లో దుమ్మని బాలముకుందాం, పెంబి పెద్ద మల్లయ్య, ఇస్లావత్ శంకర్, అంకతి గంగాధర్, పుదరి నర్సయ్య, మిట్టపెల్లి జలపతి, చెవుల గంగయ్య, రాజ గంగారాం, అబ్దుల్ సలీమ్, మామిడాల గంగాధర్, ఆర్.గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటి కాంట్రాక్ట్ ప్రోగ్రాం

-మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటి కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. జగిత్యాల ఎస్పి ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పి రవీందర్‌రెడ్డి సూచనలతో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 35 మంది సిబ్బందితో కలిసి నిర్వహించిన కమ్యూనిటి కాంట్రాక్ట్ ప్రోగ్రామ్‌లో ప్రజలతో మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్థులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించా లన్నారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లక బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ళ ఫోన్‌కాల్స్, మేసెజ్‌లకు, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవ న్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కల్గి ఉండాలన్నారు. గ్రామంలో మరింత స్వీయ రక్షణ కొరకు సిసి కెమెరాలు అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని భద్రతా పరమైన అంశాలలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమాసాగర్, మల్లాపూర్ ఎస్సై నవీన్, మెట్‌పల్లి ఎస్సై శ్యాంకుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డిసంఘ భవనంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు ప్రారంభించారు, దృష్టి లోపం ఉన్న పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి వారే స్వంత ఖర్చులు భరించి ఆపరేషన్ చేయనున్నారు. వైద్య శిబిరంలో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 17 మందిని ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటబుల్ నేత్ర చికిత్స రేకుర్తి వారి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కిరెడ్డి సంతోష్‌రెడ్డి, సభ్యులు చేపూరి కిషన్, దేవసాని కృష్ణ, సాయబుగారి దేవదాస్‌గౌడ్, స్వామిగౌడ్, ఎర్రోల్ల నాగరాజుగౌడ్, లింగంపల్లి పర్శరాములు, దోమకొండ ఎల్లంలతో పాటు స్థానిక ఆర్‌ఎంపి వైద్యులు సత్యనారాయణ, కుతుబ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ శివారులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మెట్‌పల్లి పట్టణంలోని బిబినగర్ కాలనీ హెచ్‌పి గ్యాస్ గోదాం రోడ్‌లో ఇటుక బట్టి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయి ఉండగా అటువైపు వెళ్తున్న వ్యక్తులకు ఇటుక బట్టి సమీపంలో దుర్వాసన రావడంతో దగ్గరికి వెళ్లి చూడగా మృతి చెందిన వ్యక్తి మృతదేహం కనిపించింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని ఎవరైనా హత్య చేశారా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా ? అనే విషయం దర్యాప్తులో తెలుస్తుందని పోలీసులు తెలిపారు. కాగా మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 45సం.ల వరకు ఉండొచ్చని పది రోజుల క్రితం మరణించి ఉండొచ్చని అందుకే మృతదేహం కుళ్ళిపోయి ఉంటుందని పోలీసులు తెలిపారు. కుళ్ళిన స్థితిలో మృతదేహం పడి ఉండడంతో మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పోస్టుమార్టం చేయించి మెట్‌పల్లి మున్సిపల్ కార్మికులచే అంత్యక్రియలు జరిపించినట్లు మెట్‌పల్లి సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. కాగా పట్టణంలో మళ్ళీ హత్య జరిగి ఉండొచ్చనే అను అనుమానంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు.

## బస్‌డిపో సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసిన డిపో మేనేజర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మెట్‌పల్లి బస్ డిపోకు ఆదాయం రూ.12,86,222 రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బస్‌డిపో మేనేజర్ వేదవతి బస్‌డిపోలో కండక్టర్లకు, డ్రైవర్లకు, డిపో సిబ్బందికి శుక్రవారం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఉద్యోగులందరిని పేరు పేరున ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బస్‌డిపో అధికారులు, సిబ్బంది పవన్, గ్యారెజ్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయులకు సిపిఎస్ విధా నాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్ టియు సంఘం ఉపాధ్యాయులు శుక్ర వారం చందుర్తి తహశీల్దార్ శ్రీని వాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల లోపు ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని అన్నారు. లేనిచో ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, వికృతి లక్ష్మినారాయణ, కైరా లింగయ్య, బాలకిషన్, రమేష్, రవి కుమార్, రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## వర్షకొండలో స్వచ్ఛతా పక్షోత్సవాలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా పక్షోత్సవాలు ఈనెల 1 నుండి 15వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గద్దం శంకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇందుకు గాను ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని అందులో భాగంగా ఉపాధ్యాయులు స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించినట్లు తెలిపారు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఇంటి పరిసరాలు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మురళి, ఇమ్మానుయేల్, మమతలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి డివిజన్ వేల్ఫేర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడిగా శంకర్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



ఆర్ఎంపి, పిఎంపి డివిజన్ వేల్ఫేర్ అసోసియేషన్ మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల, మెట్‌పల్లి టౌన్ నూతన కమిటి శుక్రవారం పట్టణంలో ఏకగ్రీవంగా ఏర్పడింది. కాగా డివిజన్ నూతన కమిటి అధ్య క్షుడిగా డా.బండి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్ల రవి, కోశాధికారిగా కొప్పుల లక్ష్మీనర్స య్య, ఎన్నికయ్యారు. ఇది జిల్లా బాడీ ఆధ్వర్యంలో జరగగా ఎన్నికైన వారిని ఘనంగా శాలువతో కమిటి సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు గాజంగి రాజమల్లయ్య, జిల్లా అధ్యక్షుడు ఐలేని రాజేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సందుపట్ల రాజేశం, క్యాషియర్ చంద్రశేఖర్‌రావు, అధికార ప్రతినిధి నరసింహులు పాల్గొన్నారు.

## ఎంటీసీ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి ఎంపీటీసీ లక్ష్మి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయ కులు పరామర్శించారు. ఇటీవల ఎంపీటీసీ భర్త లింగంపల్లి లింగ య్య అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం తన ఇంటికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శయ్య,కోనరావుపేట ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట గోపాల్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా మల్యాల దేవయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అం డగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## మెట్‌పల్లి తహసీల్దార్‌కు బిజెపి శ్రేణుల సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి తహసీల్దార్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ఆకుల శేఖర్‌ని తహసీల్దార్ కార్యాలయంలోబిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవి స్వీకరణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మం చాల శివ, బిసి మోర్చ మండ లాధ్యక్షుడు బోగ గంగా ధర్, సార గంగారెడ్డి పాల్గొన్నారు.

# మూతపడ్డ నాలుగు సినిమా థియేటర్లు

**- రోడ్డున పడ్డ నలభై కుటుంబాలు..**

**-అపన్న హస్తాల కోసం ఎదురుచూపులు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం చంద్రమండలాన్ని, సూర్య మండలాన్ని తాకడంతో ప్రతి ఇళ్ల కలర్ టీవీలతో సినిమా టాకీస్‌లను మరిపిస్తున్నాయి. దీనికి తోడు గత మూడు సంవత్సరాల క్రితం వచ్చిన కరోనా వ్యాధి సినిమా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసింది. ఇది ఇలా ఉండగా పెద్ద పెద్ద సినిమాలకు ప్రభుత్వం ఉన్న సినిమా టికెట్ల రేట్ల కన్న పెద్ద సినిమాల పేరుతో టికెట్ల రేట్లు పెంచుకోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల సినిమా ప్రేక్షకులు సినిమా టాకీస్‌ల వైపు కన్నెతి చూడకుండా పోయింది. దీనితో గడిచిన 5-6 సంవత్సరాల కాలంలో సినిమా టాకీస్‌లకు వెళ్లి సినిమాలు చూసే వారి సంఖ్య రాను, రాను తగ్గుతూ వచ్చింది. సినిమా థియేటర్ల యజమానులకు లాభాలు అంతగా రాకపోవడం, గుత్తాధిపాత్యం గల థియేటర్ కాంట్రాక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లకు సంవత్సరాల పాటు సినిమా టాకీస్‌లను లీజుకు ఇవ్వడంతో, ఏ మాత్రం గిట్టుబాటులేకపోవడంతో సినిమా థియేటర్ల యజమానులు పలు కారణాలు చూపుతూ సినిమా టాకీస్‌లను మూసివేయడంతో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వందలాది కుటుంబాలు ఇప్పటికే రోడ్డున పడ్డాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లాలోని వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో ఒకనాడు ఆరు సినిమా థియేటర్లు కిక్కిరిసిన ప్రేక్షకులతో, రోజుకు నాలుగు ఆటలతో సినిమాలు ప్రదర్శించేవారు. ఆనాటి ఆ సినిమా కళ నేడు అదృశ్యమైపోయింది. గత కొంత కాలం క్రితం జమ్మికుంట పట్టణంలోని రత్న కళామందిర్, వెంకటేశ్వర, ఓంసాయి డిలాక్స్ థియేటర్లు పూర్తి స్థాయిలో మూతపడ్డాయి. గత నాలుగు మాసాలుగా 45ఏండ్లుగా నడిచిన హరిహర థియేటర్ మూత పడడంతో థియేటర్లలో పనిచేస్తున్న సుమారు 40 కుటుంబాలు ఉపాధి కొల్పోయి రోడ్డున పడ్డాయి. ప్రస్తుతం పట్టణంలో అన్నపూర్ణ థియేటర్, మురళి డిలాక్స్ రెండు టాకీస్‌లు మాత్రమే నడుస్తున్నాయి. ఈ థియేటర్‌లలో పేరున్న సినిమా హీరో, పెద్ద సినిమా అయితే 7-15రోజుల పాటు నడుస్తున్నాయి. మధ్య మధ్యన సినిమా చూసే ప్రేక్షకులు లేక మ్యాట్నిషో, సెకండ్ షో లాంటి ఆటలు రద్దు అవుతున్నాయని థియేటర్ యాజమాన్యాలు అంటున్నాయి. కొత్త సినిమాలు రిలీజ్ అయినప్పుడు ప్రభుత్వం టికెట్లు పెంచుకునే అవకాశం సినిమా థియేటర్లకు ఇవ్వడంతో యాభై రూపాయల టికెట్ 75రూపాయలు, 70రూపాయలు ఉన్న టికెట్ 150 రూపాయలు, 100 రూపాయలు ఉన్న టికెట్ 250 రూపాయల ధరలు పెంచడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు సినిమా టాకీస్‌ల వైపు చూడడం మొఖం చాటేసారు. ఒక కుటుంబం సినిమా చూడడానికి వస్తే వెయ్యి రూపాయల నుండి 1500రూపాయల వరకు ఖర్చు అవుతుండడంతో పేద కుటుంబాలకు సినిమా టాకీస్‌లకు వెళ్లడం భారంగా మారింది. దీనితో టివీల్లో వచ్చే సినిమాలకే ప్రేక్షకులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

**రోడ్డున పడ్డ కుటుంబాలు.. ఆపన్న హస్తాల కోసం ఎదురుచూపులు..**

సినిమా థియేటర్లలో ఏళ్ల తరబడి అనేక కుటుంబాలు థియేటర్ మేనేజర్లుగా, సూపర్ వైజర్లుగా, బుకింగ్ క్లర్క్‌గా, గేట్ కీపర్‌గా, ఆపరేటర్లుగా, థియేటర్ క్లీనర్స్‌గా, పబ్లిసిటీ బాయ్స్‌గా పలు హోదాలలో పనిచేసుకుని నెలకు 5వేల రూపాయల నుండి 10వేల రూపాయల వరకు ఉపాది పొందే సుమారు 40కుటుంబాలు ఒక్క జమ్మికుంట పట్టణంలోనే రోడ్డున పడ్డాయంటే, మిగితా ప్రాంతాలలో పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నాయో.. అర్ధం చేసుకోక తప్పదు.



మేనేజర్ పేరుమాండ్ల రవీందర్ మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా సినిమా టాకీస్‌లోనే మేనేజర్‌గాపని చేస్తున్నాం. వచ్చే 10వేల జీతం కుటుంబాన్ని పోషిం చుకున్నంపిల్లల చదువులు, స్కూళ్ల ఫీజులు, ఇంటి ఖర్చులతో సర్దుకుని జీవించే వాళ్లం, అలాంటిది అన్నం పెట్టిన హరిహర థియేటర్ నాలుగు మాసాలుగా బంద్ కావడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని, ప్రభుత్వం రోడ్డున పడ్డ కుటుంబాలను ఆదుకోవాలని రవీందర్ వాపోయారు.



గేట్ కీపర్ యండి బషీర్ మాట్లాడుతూ సినిమా థియేటర్‌లో గత 25 సంవత్సరాలుగా గేట్ కీపర్‌గా పనిచేస్తూ వచ్చే 5వేల రూపాయలతో కుటుంబాన్ని పోషించుకునే వారమని, ఇప్పుడు ఆ ఉపాధి దూరం కావడంతో భోజనానికి ఇబ్బంది కరంగా మారిందని ప్రభుత్వం అన్ని వర్గాల కార్మికులను ఆదుకున్నట్లుగానే సినిమా టాకీస్‌లలో పనిచేసే చిరు కార్మికులను ఆదుకోవాలని, ఏదైనా ఉపాధి చూపాలని బషీర్ విజ్ఞప్తి చేసారు. సినిమా టాకీస్‌లలో పనిచేస్తున్న ఆరువాల శ్రీనివాస్‌రాజు, టి సునీల్ కుమార్‌లతో పాటు పలువురు థియేటర్‌లలో పనిచేసే కార్మికులు ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## దివ్యాగులకు ఉచిత ఉపకరణల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ అన్నారు. శుక్రవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ,సమగ్ర శిక్ష తెలంగాణ వారి అధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణిని నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండురి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు 4016 రుపాయలు ఫించను అందించడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా దివ్యాంగులకు ఏ ప్రభుత్వం సంక్షేమం కోసం కృషి చేయడం లేదని అన్నారు.దివ్యాంగులకు రిజర్వేషన్లు అమలు చేస్తు వారి జీవన భద్రతకు అర్ధిక ఎదుగుదలకు విశేష కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విధ్యాధికారి రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ,వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు, కమాలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించాలి

కోనరావుపేట,ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పై దృష్టి సారించాలని తహసీల్దార్ విజయప్రకాష్‌రావు సూచించారు. శుక్రవారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయప్రకాష్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పరిస్థితుల్లో చదువుతోనే కుస్తీలు పడుతున్నారని అన్నారు. మనస్సు ప్రశాంతంగా ఉండాలంటే క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. చదువుతో పాటు ప్రతి విద్యార్థికి ఎంతైనా అవసరమన్నారు. అందుకే ప్రభుత్వం పాఠశాలలో నిర్వహించే ఈ క్రీడా పోటీలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుపాటి భారతి, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎస్సై అంజనేయులు, నాయకులు బాపురెడ్డి, ఉపాధ్యాయులు,పీఈటీలు,విద్యార్థులు ఉన్నారు.

## ఓటింగ్ యంత్రాలపై అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రంలో మోడల్ స్కూలు విద్యార్థులు ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగహన కల్పించారు. స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు ప్రయోగత్మకంగా ఈవీఎంలు తయారుచేసి పని చేసే విధానం, పారదర్శకతపై అవగహన కల్పించారు. ఓటు వేసిన తర్వాత ఓటు వేసిన అభ్యర్థి గుర్తుకు ఓటు నమోదైందా లేదా అన్న విషయం వివి ప్యాట్‌ల ద్వారా తెలుసుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఉపాధ్యయులు మనోజ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## దళిత బంధు అర్హులకు దక్కనివ్వకుంటే ఊరుకోం

మల్యాల, ప్రభాత వార్త:



అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వకుంటే మల్యాల మండలంలో ఎమ్మెల్యే రవి శంకర్ పర్యటనను అడుగడుగునా అడ్డుకుంటామని అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నాయకులు సంజీవ్, గంగాధర్, నారాయణ, అనిల్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.... దళిత బంధు ఎంపిక లో టిఆర్ఎస్ నాయకుల సిఫార్సు చేసిన వారికి మాత్రమే ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొనడం సరికాదని, దళిత బంధు పథకం కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకే ఇస్తామని అంతా మా ఇష్టం అంటూ పేర్కొనడం దళిత జాతికి అన్యాయం చేసినట్టేనని వారు పేర్కొన్నారు. అర్హులైన దళితులందరికి దళిత బంధు పథకం దక్కకపోతే ఊరుకునేది లేదని వారు పేర్కొన్నారు.

## మాజీ ఎంపి పొన్నంకు ఘన సన్మానం చేసిన ఎస్‌పి రాజయ్య గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ కమిటి చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు శుక్రవారం ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌పి రాజయ్య గౌడ్ కరీంనగర్ లో వారి స్వగృహం నందు ఘనంగా సన్మానం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎస్‌పి రాజయ్య గౌడ్ మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో బిసిలు ఒక్క తాటి పైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యనమల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు కిట్లు అందజేసిన ఆర్‌డివో

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల తహశీల్ధార్ కార్యాలయాన్ని పెద్దపల్లి ఆర్‌డివో మదన్ మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బిఎల్ఓ లకు ఓటర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డివో మదన్‌మోహన్ ఓట్ల జాబితాలో చేర్పులు, మార్పులు తొలగింపులపై మాట్లాడుతూ.... చనిపోయిన వారి ఓట్లను తొలగించడం ఓటర్ లిస్టులో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండకుండా సరిచేయడం మొదలగు వాటిపై అవగాహన కల్పించి బిఎల్ఓ ల అందరికి కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ బి. యాకన్న, ఆర్ఐ బి. రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# వీరుల ప్రాణ త్యాగాలతో.. చరిత్రలో నిలిచిపోయిన పుణ్య భూమి భారతదేశం

**- రాష్ట్ర బిజెపి ఎన్నికల కన్వీనర్ ఈటల**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎందరో వీరుల ప్రాణ త్యాగాలతో చరిత్రలో మన పుణ్యభూమి నిలిచిపోయిందని పవిత్ర భారతదేశంలో ఈ గడ్డపై మనమందరం కలిసి జీవించడం ఆ పుణ్యమూర్తుల ఫలమని హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని కందుగుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపు మేరకు మేరా మాటి.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఈటల రాజేందర్, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి శ్రేణులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి పూజ చేసిన అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారతదేశం హితం కోసం అనుక్షణం పరితపించి, దేశం కోసం త్రికరణ ప్రాయంగా ప్రాణాలు అర్పించిన చరిత్ర గల ఎందరో మహానుభావులను కలిగిన ఏకైక పుణ్యభూమి భారత దేశం అని ఈటల రాజేందర్ అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవం ముగింపు, మేరా దేశ్.. మేరా మాటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మట్టికి నివాళులు అర్పిస్తూ వీరులకు వందనం అర్పించే ఉద్దేశంతో నా మట్టి.. నా దేశం.. నేను పుట్టిన.. నన్ను కన్న దేశం.. మన మట్టికి నమస్సులు మన వీరులకు వందనం.. పేరిటా కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో సమరయోధులు రక్షణ సిబ్బంది, రాష్ట్ర పోలీస్ సిబ్బంది, తెలంగాణ అమరవీర కుటుంబ సభ్యులను కలుపుకుని, వారి నివసిస్తున్న ప్రాంతాల నుండి మట్టిని సేకరించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. దేశ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను గుర్తించి ఆ ప్రాంతాల నుండి మట్టిని సేకరించే కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు పూర్తి చేయాలని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. దేశ సమగ్రతను, ఐక్యతను, ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని నింపడం కొరకు, దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు విడిచి చరిత్రలో కనీస గుర్తింపు నోచుకుని వీరులను, వీరనారులను వెలిగితీసి దేశం నలుమూలాల ప్రతి గడ్డ నుండి పిడికెడు మట్టిని సేకరించి, దేశ రాజధానిలో వారందరి జ్ఞాపకార్థం అమృతవనం, అమరులందరిని స్మరించుకునేలా స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఈటల రాజేందర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఎర్రబెల్లి సంపత్‌రావు, మండల సాయిబాబా, శీలం శ్రీనివాస్‌తో పాటు పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.



## 1వ డివిజన్‌లో పర్యటించిన మేయర్ సునీల్‌రావు

**- మంచి నీటి సరఫరా పైపులైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగరం మధ్యలో ఉన్న డివిజన్లు ఎలాగైతే అభివృద్ధి చెందాయో విలీన గ్రామాలు, శివారు ప్రాంత డివిజన్లను కూడా అదేవిధంగా అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 1వ డివిజన్‌లో పర్యటించారు. తీగలగుట్టపల్లి ప్రాంతంలోని సరస్వతి నగర్‌లో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్‌తో కలిసి నగరపాలక సంస్థకు చెందిన 24 లక్షల నిధులతో మంచి నీటి సరఫరా పైపులైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. పైపులైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. విలీన గ్రామాలు, శివారు ప్రాంత డివిజన్ల అభివృద్ధిపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్‌కుమార్ సూచనల మేరకు 8 విలీన గ్రామాల డివిజన్‌లను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరీంనగర్ నగరంలో ఎలా అభివృద్ధి జరిగిందో అదేవిధంగా విలీన గ్రామాలు, శివారు ప్రాంత డివిజన్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంత్రి గంగుల కమలాకర్, వినోద్‌కుమార్‌లు అనునిత్యం మా వెంట ఉండి నిధులకు ఎక్కడ కొరత రాకుండా సమకూర్చుతున్నారు కాబట్టే పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# సింగరేణి ఆర్జీ 1ను సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్ రాజు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాను సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజు ఏరియా సెక్యూరిటీ అధికారి ఎం.వీరారెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఏరియాలో ఉన్న నర్సరీ, చెక్ పోస్టు, లాంగ్ వాల్ షెడ్, ఇతర డ్యూటీలలో గార్డ్స్ ఏ విధంగా తమ విధులను నిర్వహిస్తున్నారో స్వయంగా గమనించి, పోస్టులలో సెక్యూరిటీ పటిష్టంగా ఉండేందుకు తగు సూచనలు చేశారు.

## నేడు హుజురాబాద్‌కు.. మంత్రి గంగుల, వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డిల రాక

**- భారీ ర్యాలీ**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది రోజుల్లో జరుగనున్న సాధారణ శాసనసభ ఎన్నికలకు గాను, భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రభుత్వం 105మంది పోటీదారుల జాబితా విడుదల చేసిన అనంతరం మొదటి సారిగా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రానికి శనివారం తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లను వెంట బెట్టుకుని హుజురాబాద్‌లో ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి రానున్నారు. ఎన్నికల తొలిశంఖారావం కావడంతో హుజురాబాద్ పట్టణం గులాబీమయమై, బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది. కౌశిక్ రాక కోసం స్వాగతానికి గులాబి శ్రేణులు భారీ కటౌట్లు, స్వాగత తోరణాలు ఏర్పాట్లు చేసారు. హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సిఎం కేసిఆర్ విప్ కౌశిక్‌రెడ్డిని ప్రకటించిన తర్వాత మొదటి సారిగా హుజురాబాద్‌కు వస్తున్నారు. హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి అంబేద్కర్ చౌక్ వరకు మోటార్ బైకుల ర్యాలీ, వేలాది మంది ర్యాలీ నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మం త్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ వస్తుండడంతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధి నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలిరానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ఎన్నికల ప్రచారం ప్రారంభించి హుజురాబాద్ స్థానాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులు ఉవిళ్లురుతున్నారు.

# వలస కూలీ, మైనర్ బాలిక నమితపై అత్యాచారం చేసిన హంతకులను వెంటనే శిక్షించాలి

**- భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) (జె.ఎం.డబ్ల్యూ.పి) డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేర లేఖ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** ఆగస్టు 14న పెద్దపల్లి జిల్లా అప్పన్నపేటకు వచ్చిన వలస కూలీ, మైనర్ బాలిక నమితపై అత్యాచారం చేసిన హంతకులను వెంటనే శిక్షించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) (జె.ఎం.డబ్ల్యూ.పి) డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేర ఒక లేఖ విడుదలయ్యింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో పీడిత ప్రజలకు ఎలాంటి రక్షణా లేకుండా పోయిందని ఈ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు పొట్ట కూటి కోసం పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామానికి రియల్ ఎస్టేట్ వెంచర్లో భవన కార్మికులుగా పని చేస్తున్నారని, వివిధ రాష్ట్రాల నుంచి దళారీలు వలస కూలీలతో ఒప్పందం చేసుకొని పెద్దపల్లి జిల్లా సమీపం నుంచి కమాన్‌పూర్ మండలం వరకు ఇటుక బట్టీలలో పని చేస్తున్నారని, గతంలో వీరిపై కూడా అత్యాచారాలు, హత్యలు జరిగాయని, రియల్ ఎస్టేట్ వెంచర్‌లో పని చేస్తున్న నమితను ఒక వ్యక్తి తన ఇంటిలో పని ఉందని, మేస్త్రీ గోపాల్‌కు చెప్పి తీసుకు వెళ్లి మరో ముగ్గురితో కలిసి నోటిలో గుడ్డలు కుక్కి సామూహికంగా అత్యాచారం చేసి, పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో వదిలీ వెళ్లారని పేర్కొన్నారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన వారు గుర్తించి పని చేసే రియల్ ఎస్టేట్ వెంచర్ వద్దకు తీసుకెళ్లి ఆమె అక్కా, బావలకు అప్పగించారని, ఈ విషయాన్ని మేస్త్రీ గోపాల్‌కు చెప్పగా, ఎక్కడైనా చెప్తితే చంపివేస్తామని బెదిరించి, భయభ్రాంతులకు గురి చేశాడని, నమితకు తీవ్ర రక్తస్రావం జరిగినప్పటికీ పోలీసులకు సమాచారం ఇవ్వకుండా వాళ్లను బెదిరించి వాహనంలో ఎక్కించి మధ్యప్రదేశ్‌కు తరలిస్తుండగా, తీవ్ర రక్తస్రావంతో మార్గం మధ్యలో ఆమె చనిపోయినట్లుగా పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వలస రావడంతో వారికి ఎవరూ మద్దతు లేరని, యాజమాన్యం వారి పట్ల అసభ్యంగా వ్యవహరించడం, ఎక్కువ పని గంటలు పని చేయించుకోవడం, ఏం మాట్లాడినా కొట్టడం, తిట్టడం, వేధించడం, అణిచివేయడం, అత్యాచారం, హత్యలు చేయడం చేస్తున్నారని, యాజమాన్యానికి బిఆర్ఎస్ నాయకులు, పోలీసు అధికారుల అండదండలు ఉండటంతో ఏం చేసినా చెల్లుతుందని విర్రవీగుతూ ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని, నమిత ఘటన అందులో భాగమేనని, రోజు రోజుకు అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అయిపోయాయని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం అభివృద్ధి పథంలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉందని భ్రమింపచేస్తూ ఇలా పాల్పడుతున్నదని, కానీ మధ్యప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ జీవనోపాధి లేక పొట్ట చేత పట్టుకొని కుటుంబాలను, బంధువులను వదిలి పెట్టి తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పని చేస్తున్నారని, వారికి ఈ దేశంలో ఎక్కడికి వెళ్లిన రక్షణ లేదని, బేటీ పడావో-బేటీ బచావో అటకెక్కిందని, వలస కార్మికులంతా ఎక్కడికి వెళ్లినా రక్షణ లేక భయం భయంగా బతుకు వీడుస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామ్రాజ్యవాద విధానాలను అమలు చేస్తూ దోపిడీ చేస్తున్నారని, ఆ దోపిడీ విధానాలు అర్థం కాకుండా ఉండాలంటే యువతీ యువకులను పోరాటాల నుంచి పక్కదారి పట్టించడానికి సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంపొందిస్తున్నారని, 10 సంవత్సరాల వయస్సు నుంచి ముసలి వాళ్ల వరకు గంజాయి, కొకైన్, డ్రగ్స్, బ్రాందీ వంటి వాటితో మత్తులో ముంచుతుందని పేర్కొన్నారు. పాలక వర్గాల దోపిడీని అర్థం కాకుండా చేయడమే వారి ప్రధాన లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే తెలిసే విధంగా వేలాది సిసి కెమెరాలు పెట్టించారని, సాధారణ వ్యక్తులు ఏం చేసినా అవి రికార్డు అవుతాయని, కానీ పోలీసు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం, రాజకీయ నాయకులు, వారి మనుషులు ఏం చేసిన అవి రికార్డు కావని ఈ లేఖలో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ సమీపంలో నమితను వదిలి వెళ్లినా సిసి కెమెరాలో రికార్డు కాలేదని, ఇది దోపిడీ వర్గాల నైజమని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి, నమిత అత్యాచారం ఘటనను పక్కదారి పట్టించడానికి, అత్యాచారం చేసిన బాధితులు, మేస్త్రీ గోపాల్ కలిసి నమిత కుటుంబాన్ని బెదిరించి మధ్యప్రదేశ్‌కు తరలిస్తుండగా తీవ్ర రక్తస్రావం జరిగి మార్గం మధ్యలో చనిపోయిందని, కానీ ఎలకల మందు తాగి చనిపోయిందని ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని పేర్కొంటూ... నమిత అత్యాచార ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, ఘటన కారకులను వెంటనే శిక్షించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) (జె.ఎం.డబ్ల్యూ.పి) డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేర విడుదలైన లేఖలో పేర్కొన్నారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న రాష్ట్ర వ్యాప్త సమ్మె

**- యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న జరిగే సమ్మెను చేయాలని యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె నోటీస్ డీడబ్ల్యూఓ, డీఆర్‌డీకి అంగన్వాడీ యూనియన్ నాయకులు, టీచర్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే మంత్రి సత్యవతి రాథోడ్‌కి, ఐసీడీఎస్ కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించినప్పటికి అధికారుల నుండి స్పందన రాకపోవడంతో సమ్మెకు పోవాల్సి వస్తుందని అన్నారు. సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రజిత, డి.రజిత, నాయకులు కె.అరుణ, అనురాధ, విజయ, రాజాదేవి, శారద, పద్మ, శైలజ, మంజుల, సంధ్య, కవిత, అంజలి తదితరులు పాల్గొన్నారు.



# ఇండియా కూటమికి భయపడి జమిలి ఎన్నికలంటూ కొత్తరాగం ఎత్తుకున్న బీజేపీ

**- పొత్తులు ఎలా ఉన్నా ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలి**

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారతదేశాన్ని బీజేపీ ప్రభుత్వ పాలన నుండి విముక్తి చేయడానికి దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని, ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుండి బీజేపీకి వణుకు పుట్టి జమిలి ఎన్నికలంటూ కొత్త రాగం ఎత్తుకున్నదని, రానున్న ఎన్నికల్లో పొత్తులు ఎలా ఉన్నా సీపీఐ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సమావేశం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైె చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలకు పైబడి దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో అస్థిరత ఏర్పడిందని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించడమే కాకుండా ప్రభుత్వ రంగసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేయడం, ఇప్పుడు కొత్తగా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరపాలని కొత్త రాగం తీయడం దానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం హాస్యాస్పదంగా ఉందని, జమిలి ఎన్నికలు కొత్తమే కాదని, దాన్ని భూతద్దంతో పెట్టి చూడాల్సిన అవసరం లేదని, ప్రజల దృష్టిని మరల్చడానికి బీజేపీ కుట్రలు పన్నుతుందని, దేశ ప్రజలు గమనించాలని, రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి రాకుండా చేయకతప్పదని చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పనులు అశాస్త్రీయంగా నాణ్యతలోపంతో జరిగాయని, వర్షాలకు షాప్‌లల్లోకి నీళ్లు వస్తున్నాయని అంటున్నారని అన్నారు. చిన్న చిన్న గల్లీలల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేదని వ్యాపారులు వాపోతున్నారని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, జీడీ రమేష్, మెతుకు కాంతయ్య, షబానా మహమ్మద్, లయక్, దండి రవీందర్, ముల్కల కవిత, పొరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. రోజురోజుకు ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో రాష్ట్రంలో సీపీఐ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని, ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలను గుర్తించి నియోజకవర్గాల్లో పని చేయాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోటీ చేసే స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరపాలని నాటి సాయుధ పోరాట అమరుల స్మారక స్థూపాల వద్ద నివాళ్ళర్పించి వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, కర్రె బిక్షపతి, తాండ్ర సదానందం, గుంటి వేణు, వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గడిపె మల్లేష్, గోషిక మోహన్, ఆదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వెల్మ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మంత్రి గంగుల



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** వెల్మ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినంధించిన రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ పద్మనాయక వెల్మ సంఘం నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని కరీంనగర్ మంత్రి గంగుల కమలాకర్ శుక్రవారం పద్మ నాయక కళ్యాణ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు రాజేందర్‌రావు, రమణారావు, పద్మనాయక, వెల్మ సంఘం అధ్యక్షులు జవ్వాడి వేణుగోపాలరావు, కార్యదర్శి ప్రకాష్‌రావు, భూపతిరావు, భీమ్‌రావు, కార్యవర్గ సభ్యులు సుంకిశాల సంపత్‌రావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా**

# గాజె రమేష్ నియామకం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా గాజె రమేష్‌ని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు. నన్ను నియమించిన జాజుల శ్రీనివాస్ గౌడ్‌కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్చచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్‌లకు, ఈ నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, సహకరించిన బీసీ నాయకులకు అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గాజె రమేష్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమం సంఘఅభివృద్ధికి, బీసీల సమస్యలపై నిరతరం పోరాటం చేస్తానని, బీసీలకు చెందిన కల్లుగజేస్తానని అన్నారు.

## ఏసిబి తనిఖీలపై విచారణ

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** 2016లో కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయంలో జరిగిన ఏసీబీ తనిఖీలపై విచారణ జరుపుతున్నట్లు ఎంక్వైరీ ఆఫీసర్, ఉపరవాణ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. 2016లో జరిగిన తనిఖీల తర్వాత 8 మంది సిబ్బందిపై చార్జ్ మెమో జారీ చేయడం జరిగిందని, అప్పుడు వచ్చిన ఆరోపణలను విచారించడానికి ప్రభుత్వం తనను విచారణాధికారిగా నియమించిందని, ఈ విచారణ 10 రోజ్లు ముగించి ప్రభుత్వానికి నివేదికను అందజేస్తానని మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.

# పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి రూ.5లక్షలు మంజూరు

**- ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**



**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01 :** మండల పరిధిలోని కొండపల్కల గ్రామ ముదిరాజ్ కులదైవం పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధిలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ పత్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. 9ఏళ్ల పాలనలో కొండపల్కల గ్రామం అభివృద్ధికి ఎంతో కృషిచేశామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆదరించి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి సంపత్, నాయకులు అడప శ్రీనివాస్, నల్గొండ తిరుపతిగౌడ్, కడారి ప్రభాకర్, బొల్లం శ్రీనివాస్, ముధిరాజ్ సంఘం అభ్యులు పాల్గొన్నారు.

## అల్ఫోర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ పోషకాహార వారం వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ పోషకాహార వారం అల్ఫోర్స్ న్యూట్రివిబిన్ 2023 అను పేరిట వారం రోజుల వేడుకలను కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజలలో పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవాగాహన కల్పించాడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశ ప్రజలలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం పోషన్ అభ్యాన్ కార్యక్రమాన్ని, ప్రజలు ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండేలా ఫిట్ ఇండియా ఉద్యమం వంటి అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ఆరోగ్యపరమైన మనుగడ కోసం మనం తీసుకొనే ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్‌లు, కొవ్వు, ప్రోటీన్‌లు, ఖనిజలు, విటమిన్‌లు, నీరు వంటి పోషకాలు సమపాల్లలో ఉండేల చూసుకోవాలని, శరీరంలో పోషకాలు లేకపోవడం వల్ల మన రోగనిరోధక వ్యవస్తకు వాతావరణంలో ఉండే వైరస్‌లు, బ్యాక్టీరియలు హానీ కలుగచేసి తాద్వార జబ్బులు వస్తాయి. కావున ఈ వారం రోజుల కార్యక్రమాములో భాగస్వాములై ప్రజలకు వివిధ రకాల పోషక విలువల గురించి అవగాహన కలిగించాలని కొరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు వివిధ పోషక వంటలపై పోటి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి




**మానకొండూర్, ప్రభాతవార్త సెప్టెంబర్ 01 :** మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో గుట్టు కనకయ్య ఇటీవల మృతిచెందగా, శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతుడి కుమారుడు రమేష్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్ల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి సంపత్, నాయకులు కొలిపాక రాయమల్లు, రవి, రమేష్, శ్రీనివాస్, కడారి ప్రభాకర్, గౌడ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు నలగొండ తిరుపతిగౌడ్, యూత్ మండల అధ్యక్షుడు అడప శీను, మహిళ సంఘం మండల అధ్యక్షురాలు బొంగుని రేణుక, సాదివేని సుధాకర్, దరిపెల్లి సంపత్, బ్రహ్మం నరహరి, గణపతిరెడ్డి, కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేయాలి

**- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాహుల్**

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01 :** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు పడాల రాహుల్, ఇంచార్జ్ ఇల్తియాజ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి సమావేశం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సందర్భంగా రాహుల్ ఆమట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రజల్లోకి తీసుకెల్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమ వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో మున్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పరపు సంపత్, రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ, జిల్లా కార్యదర్శి గంప మహేష్, బోయిని కృష్ణబాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కదిరే రమేష్, శ్రావణ్, శారుక్, మణిదీప్, ఎర్రోజు సంతోష్, రాకేష్, నవీన్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అపన్న హస్తం కోసం తల్లి వేడుకోలు

## నదాతల సహాయం కోసం ఓ తల్లి ఎదురుచూపు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లికి చెందిన ఒంటరి మహిళ తన కొడుకు ను బ్రతికించుకోవడానికి సహాయం కోసం ఎదురుచూస్తోంది. కొత్తపల్లికి చెందిన షహీదా కుమారుడు సోను (16) తీవ్ర మానసిక అనారోగ్యంతో హన్మకొండలోని ఓ ప్రైవేటు హాస్పటల్ చికిత్స పొందుతున్నాడు. షహీదా ఇటీవల కాలంలో తన భర్త మొయినోద్దీన్ ను ఒక యాక్సిడెంట్ లో కోల్పోయింది. ఆయన ఎలక్ట్రిషియన్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. తండ్రి మరణంతో సోను తీవ్ర మానసిక ఒత్తిడి కి లోనై అనారోగ్యం పాలయ్యాడు. షహీదా తన భర్త మరణంతో కుటుంబ పోషణ భారంగా మారిన సందర్భంలో తన కుమారుడు పోషణ భారంగా మారిన సందర్భంలో తన కుమారుడు తీవ్ర మానసిక అనారోగ్యం కావడంతో తనను మరింత తీవ్ర మానసిక అనారోగ్యం కావడంతో తనను మరింత కృంగ దీసింది. కొంతకాలం తన కష్టంతో వైద్యం చేయించిన నయం కాకపోవడంతో పాటు వైద్యులు కొన్ని నెలల పాటు చికిత్స అవసరం అని తెలపడంతో మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తోంది. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తన కొడుకు ప్రాణాల్ని కాపాడాలని వేడుకుంటుంది. సహాయం చేయాలనుకునే దాతలు ఫోన్ పే లేదా గూగుల్ పే నెంబర్ 7416264356 (రహీమ్ ) కు లేదా క్రింది బ్యాంక్ అకౌంట్ కు 026312120000661 ఎండి షహేదా యుబిఐఎన్ 0802638 యూనియన్ బ్యాంక్ జమ్మికుంట పంపించాలని వేడుకుంటుంది. మరిన్ని వివరాలకు మహ్మద్ హుస్సేన్ బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి, కొత్తపల్లి 9492650930 సంప్రదించగలరు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ మల్టి స్పెషాలిటీ హాస్పటల్ డాక్టర్ వొల్లాల శ్రీనివాస్ మాతృమూర్తి వొల్లాల బతుకమ్మ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కల్లెపల్లి రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటానని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, సంపెల్లి సంపత్ రావు, ఎండి. నసీరోద్దీన్, ఎగ్గేటి హరీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమంలో మట్టి సేకరణ చేసిన బిజెపి నాయకులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



ఆజాద్ కా అమృత ఉత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి సూచన మేరకు జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నా దేశం నా మట్టి ( మేరి మాటి మేరి దేశ్) అనే కార్యక్రమం హుజూరాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఆకుల రాజేందర్ పాల్గొని ప్రతి ఇంటింటికి తిరిగి మట్టి స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గోపాల్ రావు, శ్రీకాంత్, కాసర్ల రాములు, బిజెపి నాయకులు భీమరి వెంకటేశ్వర్లు, భీమిరి కిషన్ రావు, తిరుపతి, ఈశ్వర్, అనేక మంది గ్రామ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో మట్టి స్వీకరణ జరిపించి ఢిల్లీకి పంపించే విధంగా ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అమృతవనం నిర్మించే సందర్భంలో మన మట్టిని ఉపయోగిస్తారని కావున అన్ని గ్రామాల ప్రజలు కార్యక్రమానికి సహకరించాలని ఆకుల రాజేందర్ అన్నారు.

## ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్ నియామకం




**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ ను నియమిస్తూ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బల్మూరి వెంకట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ.... ఇన్ని రోజులు కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీ యొక్క సూచనలు, కార్తవ్యాలను తుచా తప్పకుండా పాటించాలని తెలిపారు. విద్యార్థులతో ప్రజలతో మమేకమై సేవలు అందించినందుకు నా సేవలను గుర్తించి ఇలాంటి ఉన్నత పదవిని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో కూడా నాకు ఇచ్చిన ఉపాధ్యక్ష పదవిని విద్యార్థుల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తానని అన్నారు. ఈ నియామకానికి కృషి చేసిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ కి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇంచార్జీ థామస్ కి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్యపు జీవన్, రితీష్ రావు, నా తోటి ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలను హృద య పూర్వక కృతజ్ఞతలు తెలి పారు. ఈ నియామకంలో జిల్లా ఉపాధ్యక్షునిగా మొహమ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శులుగా దేశరాజు అనిల్, లింగంపల్లి శ్రీకాంత్, గాలేము నరేష్, ప్రణీత, నాంపల్లి, నల్లాల అఖిల్, బసవేణి తెజాస్, మహేష్, జిల్లా కార్యదర్శులుగా ఎండి పర్వీస్, పల్నాటి అభిలాష్, అస్మత్, వెంకట రమణ రెడ్డి, కొయ్యడ విజయ్, భజన సందీప్ లు నియమింపబడ్డారు.

## అనారోగ్యానికి గురైన కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన కిడ్నీ సంబంధిత వ్యాధిలో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందించారు. 29వ వార్డుకు చెందిన బిజెపి కార్యకర్త దొనకటి గాంధీ గౌడ్ కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న విషయం బూత్ అధ్యక్షులు గట్టు రాకేష్ గౌడ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తక్షణ సాయంగా రూ. 10వేల సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బిజెపి టౌన్ అధ్యక్షులు జీడి మల్లేష్, నాయకులు సల్ల సునీల్ గౌడ్, సమ్మయ్య, శ్రీనివాస్, అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ముదిరాజుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభాతో 15 శాతంగా ఉన్న ముదిరాజ్ జనాభాకు సిఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే సీట్లలో కనీసం ఒక్క సీటు కూడా ప్రకటించపోవడానికి నిరసిస్తూ ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మొన్నటి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిఎం కేసీఆర్ రాబోవు తెలంగాణ ఎలక్షన్లో 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ సుమారు తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల పై చిలుక ఉన్న ముదిరాజ్ కులస్తులను మరచిపోయి ఏ మాత్రం మేము ఉన్నామని గుర్తు లేకుండా ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం పట్ల కేసీఆర్ కు ముదిరాజులపై ఉన్న వ్యతిరేకత అర్థం అవుతుందని అన్నారు. దీనికి జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఏ పార్టీ అయిన సరే ముదిరాజులను విస్మరించి టికెట్ కేటాయించకపోతే రానున్న ఎన్నికల తప్పనిసరి ముదిరాజుల పవర్ ఏందో చూపిస్తాం మా దెబ్బేందో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల అధ్యక్షులు బోయిని చంద్రయ్య, ఉప అధ్యక్షులు దండవేని నర్సయ్య, బోయిని రాజు, కార్యదర్శి గండి నారాయణ, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్

**రుద్రంగి, ప్రభాత వార్త:** మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్, కెజిబివి, గురుకుల, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు తెలియజేయునది ఏమనగా రుద్రంగి మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలు సెప్టెంబర్ 2వ తేది నాడు బాలికలు, సెప్టెంబర్ 4వ తేది నాడు బాలురు మధ్య రుద్రంగి జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలలో అండర్ – 14 బాల బాలికలకు, అండర్ – 17 బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే ఎస్‌జిఎఫ్ పోటీలకు పంపడం జరుగుతుంది అని ఎస్‌జిఎఫ్ మండల అధ్యక్షులు రుద్రంగి ఎమ్ఈఓ శ్రీనివాస్ దీక్షితులు, ఎస్‌జిఎఫ్ కన్వీనర్ పిఈటి రుద్రంగి హెప్సీబా ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకూ పిఈటి మొబైల్ నంబర్ 9391441816నెంబర్ ని సంప్రదించగలరని మండల విద్యాధికారి తెలిపారు.

## కెసిఆర్ చిత్రపటానికి విఏఏల క్షీరాభిషేకం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల(విఓఏ)ల వేతనాలను పెంచిన నేపథ్యంలో కొడిమ్యాల మండల విఓఏల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏల యూని యన్ అధ్యక్షురాలు నర్మద, పరిహీన్, సమీరా అన్ని గ్రామాల సంఘాల విఓఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా రామగుండంను మార్చాం

- కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా గెలిపిద్దాం
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అభివృద్ధి చిరునామాగా రామగుం డంను మార్చామని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం పోతనకాలనీ నుంచి యైటింక్లయిన్ కాలనీ వరకు వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్‌లో 30లక్షలతో సిసి రోడ్డు, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు, 17వ డివిజన్‌లో 10లక్షలతో శ్రీరామ కళా మండలి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17, 18, 19 డివిజన్లలో కార్పొరేషన్ నుంచి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతీ డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నమస్యాత్మకంగా ఉన్న పోతన కాలనీ యైటింక్లయిన్ కాలనీ మధ్య బ్రిడ్జి రోడ్డు సమస్యను తాను ఎమ్మెల్యేగా గెలివాక వెంటనే పరిష్కారం చేశా మని అన్నారు. గతం లో చిన్న పాటి వర్షం పడితే పోతనకాలనీ, యైటింక్లయిన్ కాలనీ మధ్య రాకపోకలు నిలిచిపోయేవని, బొక్కల వాగు దాటేందుకు ప్రజలు ఎంతగానో ఇబ్బందులకు గురయ్యే వారని చెప్పారు. పోతనకాలనీ యైటింక్లయిన్‌కాలనీ మధ్య బ్రిడ్జి ఏర్పాటుతోపాటు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని, కెసిఆర్ సేవలు ఇంకా తెలంగాణకు అవసరమని, కెసిఆర్‌ను ఈసారి ఎన్నికల్లో మళ్లీ గెలిపించి హ్యాట్రిక్ సిఎంగా చేద్దామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, బాదె అంజలి దేవి, సాగంటి శంకర్, తాళ్ల అమృతమ్మ రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు అయిలి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ యాదవ్, గుడెల్లి రాంచందర్, గౌస్ పాషా, ఎడవెల్లి గోపాల్ రావు, హరిహర నాయక్ తదితరులున్నారు.

# మున్నూరు కాపులందరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలి

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



మున్నూరు కాపులందరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో రూ.20లక్షల ఎసిడిపి నిధులతో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు అందరినీ పార్టీలకు అతీతంగా కలుపుకు పోవాలన్నారు. గత పదేళ్ల కాలంలో సంఘ భవన నిర్మాణం ముందుకు సాగలేదని తెలిపారు. భవన నిర్మాణానికి ఎసిడిపి నిధుల ద్వారా 20లక్షలు, మున్సిపల్ నుంచి మరో 40లక్షల రూపాయలు కేటాయించామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, దాతు శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, కౌశిక లత, కౌశిక హరి, మున్నూరు కాపు సంఘ నాయకులు లైశెట్టి రాజయ్య, ముచ్చకుర్తి చంద్రమౌళి, ఇందూరి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు కల్వ లింగస్వామి, గంగ శ్రీనివాస్, రాకం వేణు, అచ్చ వేణు, ధరణి జలపతి, చెలకలపల్లి శ్రీనివాస్, తోట వేణు, పీచర శ్రీనివాస్, అడప శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, ఇనుముల సత్యం, అర్కనపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి తిరుపతి, పుట్ట రమేష్, కుడుదల శ్రీనివాస్, దేవీ లక్ష్మినర్సయ్య, బస్వాపూర్ గంగరాజ్, వంగ వీరాస్వామి తదితరులున్నారు.

# పదవీ విరమణ పొందిన కార్మికులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 షవల్ సెక్షన్‌లో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించి శుక్రవారం పదవీ విరమణ పొందిన సల్పాల కొమురయ్య, కాసర్ల సుఖేందర్ రెడ్డి దంపతులను సెక్షన్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా షవల్ సెక్షన్ హెచ్ఓడి జనార్దన్, టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ హాజరై పదవీ విరమణ పొందిన వారికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఫిట్ సెక్రటరీ కొంగర రవీందర్, ఎస్అండ్‌డి సెక్షన్ పిట్ సెక్రటరీ ఆటుకుల రవీందర్ రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రమౌళి, క్యాంటీన్ కమిటీ నర్సింహులు, రాజమౌళి, దాసరి శ్రీనివాస్, సెక్షన్ ఇన్‌ఛార్జి లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తోట కొమురయ్య, వెన్నం సురేష్, ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయుల డిమాండ్

మల్యాల, ప్రభాత వార్త:

ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం మల్యాల మండలం పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ నాయకులు స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 1 దినాన్ని పింఛన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు, ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా తమ కోరుతున్న సిపిఎస్ రద్దు డిమాండ్ ను ప్రభుత్వం పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు అధ్యక్షులు రత్నాకర్ రావు, కార్యదర్శి ముదిగంటి విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, వినోద్, నరేందర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కళాకారులందరికీ న్యాయం చేయాలి

- కళాకారుడు మూగ రవీందర్

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం కళాకారులందరికీ న్యాయం చేయాలని ముత్తారం మండల కళాకారుడు మూగ రవీందర్ డిమాండ్ చేశారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ముత్తారం, రామగిరి మండలాల కళాకారులుసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను ఆదుకుంటామని మాట ఇచ్చారని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి అని ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమం ద్వారా కళాకారుల కలలను ప్రోత్సహిస్తూ కేవలం 585 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించారని అన్నారు. ఇందులో వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఉద్యమ సమయంలో కనిపించిన కళాకారులు ఇప్పుడు ఎందుకు గుర్తుకు రావడం లేదని ప్రశ్నించారు. ఈ 585 మంది మాత్రమే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారా అని ప్రశ్నిస్తూ అందరికీ న్యాయం చేయాలని, ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కళాకారులు అనవేన రాజమల్లు, మూగ రాజేశం, శ్రీరాముల కుమార్ యాదవ్, గంధం సమ్మయ్య, కనవేన రవి యాదవ్, మూగ సంపత్, అనవేన తిరుపతి, తోడేటి శశి కుమార్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

# సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ అధికారి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాను శుక్రవారం చీఫ్ సెక్యూరిటీ అధికారి శశిధర్ రాజు సందర్శించారు. వారు ఆర్జీ 2 ఏరియాలోని డ్యూటీ పోస్టులను, ఆర్‌విఆర్, సుశీ ప్రైవేట్ కంపెనీ సెక్యూరిటీ పోస్టులు తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించి, అక్కడ సెక్యూరిటీ డ్యూటీలో ఉన్న గార్డ్స్‌తో మాట్లాడి పోస్టుల వద్ద ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో సంస్థ ఆస్తుల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన సెక్యూరిటీ అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు. క్వారీ ఏరియాలో కేబుల్ దొంగల వల్ల ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని వారు అన్నారు. వారి వెంట ఆర్జీ 2 ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఆర్జీ 1 ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ I నుంచి ఆగస్టులో 98శాతం బొగ్గు ఉత్పత్తి

- ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఆగస్టు నెలలో 98శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఆర్జీ 1 నుంచి ఆగస్టు నెలలో 3,14,000 టన్నులకు గాను 3,08,658 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. గనుల వారిగా 1, 3వ ఇంక్లయిన్ నుంచి 13,266 టన్నులు, జిడికె 2, 2ఎ నుంచి 18,453 టన్నులు, జిడికె 11 నుంచి 51,480 టన్నులు, ఓసిపి 5 నుంచి 2,25,459 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటుజిఎం రాంమోహన్, అధికారులు రామ్మూర్తి, ఆంజనేయులు, కిరణ్ రాజ్‌కుమార్, చంద్రశేఖర్, మదన్ మోహన్, నాగేశ్వర రావు, ధనలక్ష్మి భాయి, ఆంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, సారంగపాణి, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, సేవా అండ్ కమ్యూనికేషన్ కో ఆర్డినేటింగ్ అధికారి హన్మంత రావు తదితరులున్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విఓఏలు

మల్యాల, ప్రభాత వార్త:



రాఖీ పౌర్ణమి రోజు సిఎం కేసీఆర్ మహిళా సంఘాల నిర్వహణలో ప్రధాన పాత్ర వహిస్తున్న విఓఏల గౌరవ వేతనాన్ని పెంచుతూ తీసు కున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనం వద్ద సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. చాలీ చాలని వేతనాలతో గడుపుతున్న తమకు పండుగ సందర్భంగా వేతనాల పెంపు ప్రకటన పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన హంతకులను వెంటనే శిక్షించాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కార్యదర్శి వెంకటేష్ డిమాండ్..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),. ప్రభాతవార్త:

పొట్టకూటి కోసం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామానికి ఉపాధి కోసం రాగా, కామాందులైన రియల్ ఎస్టేట్ వ్యాపారులు మైనర్ బాలిక నమితపై ఆగష్టు 14న సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ జయశంకర్-మహబూబాబాద్-వరంగల్-(2)-పెద్దపల్లి, (జె.ఎం.డబ్యూ.పి) డివిజన్ కమిటీ మావోయిస్టు కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలాయాస్ వెంకటేష్ శుక్రవారం విలేకరులకు పంపిన లేఖలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో పీడిత ప్రజలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు పొట్టకూటి కోసం అప్పన్నపేట గ్రామానికి వచ్చి రియల్ ఎస్టేట్ వెంచర్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. నమితను ఒక వ్యక్తి తన ఇంటిలో పని ఉందని, మేస్త్రి గోపాల్‌కు చెప్పి తీసుకువెళ్లి, మరో ముగ్గురితో కలిసి నోటిలో గుడ్డను కుక్కి సామూహిక అత్యాచారం చేసి పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో వదిలివెళ్లారని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన వారు గుర్తించి పనిచేసే రియల్ ఎస్టేట్ వెంచర్ వద్దకు తీసుకువెళ్లి వారి అక్కా-బావలకు నమితను అప్పగించారని, ఈ విషయం మేస్త్రి గోపాల్‌కు చెప్పగా, ఎక్కడైనా చెబితే చంపివేస్తామని బెదిరించి వారిని భయభ్రాంతులకు గురి చేసారని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. నమితకు తీవ్ర రక్తస్రావం జరిగినప్పటికి పోలీసు లకు సమాచారం ఇవ్వకుండా వాళ్ల కుటుంబీకులను బెదిరించి వాహనంలో ఎక్కించి మధ్యప్రదేశ్‌కు తరలిస్తుండగా నమిత తీవ్ర రక్తస్రావం తో మార్గమధ్యంలో చనిపోయిందని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో వివరించారు. దూర ప్రాంతాల నుండి భుక్తికోసం, వలస రావడంతో ఇక్కడ ఎవరు వారికి మద్దతు లేరని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అసభ్యంగా వ్యవహరించడం ఎక్కువ పనిగంటలు పనిచేయించుకోవడం ఏం మాట్లాడిన కొట్టడం, తిట్టడం, అనిచివేయడం, అత్యాచారం, హత్యలు చేయడానికి ఒడిగడుతున్నారని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. యాజమాన్యానికి అధికార బిఆర్ఎస్ నాయకులు, పోలీస్ అండదండలు ఉండడంతో ఏం చేసిన చెల్లుతుందని విర్రవీగుతూ ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నమిత ఘటన అందులో భాగమేనని, రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అవుతున్నాయని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి నరేంద్రమోడి పాలనలో దేశం అభివృద్ధి పథంలో ప్రపంచంలో ఐదోవ స్థానంలో ఉందని, ప్రజలను భ్రమింపజేస్తూ ఇలా పాల్పడుతున్నారని, మధ్యప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికి జీవనోపాదం లేక పొట్ట చేతపట్టుకుని వేలాది కుటుంబాలు వారి బంధువులను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పనిచేస్తున్నారని మావోయిస్టు కార్యదర్శి తన లేఖలో పేర్కొన్నారు. పేదలకు ఈ దేశంలో ఎక్కడి వెళ్లిన రక్షణ లేకుండా పోయిందని, " బేటి పడావో.. బేటి బచావో " అటకెక్కిందని వలస కార్మికులంతా ఎక్కడికి వెళ్లిన రక్షణ లేక భయం భయంగా బతుకులు ఈడుస్తున్నారని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామ్రాజ్యవాద విధానాలను అమలు చేస్తూ దోపిడి చేస్తున్నారని, ఆ దోపిడి విధానాలు అర్థం కాకుండా ఉండాలంటే పోరాటాల నుండి పక్కదారి పట్టించడానికి సామ్రాజ్యవాద సంస్కృతిని పెంపొందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల వయస్సు నుండి గంజాయి, కొకైన్, డ్రగ్స్, బ్రాండి వంటి వాటితో మత్తులో ఉంచుతుందని, పాలక వర్గాల దోపిడిని అర్థం కాకుండా చేయడమే వారి ప్రధాన లక్ష్యం అని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే సీసీ కెమెరాలు, పోలీస్ అధికారులు, అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు, వారి మనుషులు ఏం చేసిన అలాంటి పనులు రికార్డు కావని, వెంకటేష్ తన లేఖలో ఎద్దేవ చేసారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నమితసంఘటనను పక్కదారి పట్టించడానికి అత్యాచారం చేసిన బాధితులను మేస్త్రి గోపాల్ కలిసి నమిత కుటుంబాన్ని బెదిరించి బయటకు రాకుండా చూసారని, ఎలకల మందు తాగి చనిపోయిందని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నించారన్నారు. నమిత అత్యాచార ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, ఘటన కారకులను వెంటనే శిక్షించాలని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో వివరించారు.



# చొప్పదండి వార్త



## క్రీడా పోటీల్లో ధర్మారం విద్యార్థులు ప్రతిభ

కోనరావుపేట, ప్రభాతవార్త




కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ధర్మారం పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు పీఈటీ ఖాజా మొయినొద్దిన్ తెలిపారు. ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఖోఖో అండర్-17 బాలికల విభాగంలో మండల విజేతగా నిలిచారు. అదేవిధంగా ఖోఖో బాలికల అండర్-14లో సైతం మండల విజేతగా నిలిచారు. వాలీబాల్ పోటీల్లో బాలికలు రెండో స్థానంలో నిలిచినట్లు పీఈటీ పేర్కొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, సర్పంచ్ గున్నాల అరుణ, హెచ్ఎం స్వప్నలు విద్యార్థినిలను అభినందించారు.

## జడ్పిటిసి మామ వర్ధంతికి హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి మామ మల్లారెడ్డి ప్రథమ వర్ధంతి శుక్రవారం తన స్వగ్రామమైన మండలంలోని ఎలబాక గ్రామంలో జరుగగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవయ్య, శేఖర్ గౌడ్ తో పాటు జిల్లాల్లోని ప్రముఖులు, నేతలు పాల్గొని నివాళులు అర్పించారు.

## సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఉపాధ్యాయుల వినతి

ధర్మపురి, ప్రభాతవార్త :



సిపిఎస్ పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ పెన్షన్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్ ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు రొట్టె శ్రీనివాస్, బండి మహేష్, కాశెట్టి రమేష్, కాశెట్టి శ్రీనివాస్, దావనపెల్లి రమేష్, బుగ్గారపు హరీష్, బండి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుని మృతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన కొంకి మల్ల వికాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన నీర్ల దేవేంద్ర, ఆమె 23.08.2023 న సుమారు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మల్యాల గ్రామ శివారులో ఆమె గేదెలను మేపుతుండగా, తన లైంగిక కోరిక తీర్చమని ఆమె చేతులు పట్టుకుని పొదల్లోకి లాగాడు. వెంటనే ఆమె గట్టిగా కేకలు వేయడంతో ఆమెను చేతులతో కొట్టి బండ రాయి ఆమె కాళ్లపై వేసి వికాస్ పారిపోయాడు బాధితురాలి భర్త రాజమల్లు ఫిర్యాదు చేయగా వికాస్ భయపడి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. వికాస్ తల్లి కొంకిమల్ల రాజేశ్వరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



పట్టణ 16వ వార్డుకు చెందిన వికాస్ యాదవ్‌కు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.28,500/- విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సం జయ్ కుమార్. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ ప్రవీణ్, జుంబర్తి శంకర్, సుమ కూతురు రాజేష్, నాయకులు దాసరి న్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



ఓటు హక్కు, ప్రాముఖ్యత ప్రాముఖ్యత గురించి యువతీ యువకులకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ జహీద్ పాషా అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో బిఎల్ఓలు పారదర్శకత పాటించాలని, శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్ఓలతో తహసీల్దార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఓటర్ నమోదు ప్రక్రియపై బిఎల్‌వోలకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికలకు సంబంధించిన కిట్లను బిఎల్వోలకు అందజేశారు. ఈ మండలంలోని పెండింగ్లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఓటర్ జాబితాలో మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన ఓటర్లు, డబల్ ఎంట్రీ ఓటర్ల పేరు తొలగించే సమయంలో భారత్ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 2,3 వ తేదీల్లో ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు ఓటర్ నమోదు ప్రక్రియపై పోలింగ్ బూతుల్లో స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్హత కలిగిన యువతీ, యువకులు స్పెషల్ క్యాంపుల్లో నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జయశ్రీ, చంద్రకళ, జూనియర్ అసిస్టెంట్లు ఎండి అన్వర్, టి.రాజు, శైలజ, పోతుల స్వామి, బండారి వెంకటేష్, వెలిశాల మహేష్, తూడి

# వేములవాడ వార్త

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం, రేషన్ కార్డులు అందించాలి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని బ్రిడ్జిపై శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కడారి రాములు మాట్లాడుతూ రేషన్ కార్డులు లేక ఎంతోమంది నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంటి అద్దె కట్టకపోతే నిరుపేదలను ఇంటి యజమానులు వెళ్లగొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేములవాడలో డబుల్ బెడ్‌రూం నిర్మాణం అయినప్పటికీ కేటీఆర్ స్వంత జిల్లాలో అర్హులైన నిరుపేదలకు సర్వే చేసి డబుల్ బెడ్‌రూం వెంటనే ఇవ్వాలన్నారు. వేములవాడ నియోజకవర్గ స్థాయిలో డబుల్ బెడ్‌రూంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల లోను ఇస్తామని సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అందించలేదన్నారు. వెంటనే అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు రేషన్ కార్డు, ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిపిఐ ఎల్లా దేవరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల పోశెట్టి, సిపిఐ రూరల్ మండల కార్యదర్శి గాజుల పోశెట్టి, సిపిఐరూరల్ మండల కార్యదర్శి పండుగ పోచమ్మ, వేములవాడ పట్టణ అధ్యక్షులు, నాయకులు పెంట మల్లయ్య, గాజుల దేవ, గుమ్మ లక్ష్మణ్, మల్లేశం, చారి, క్రాంతి డప్పు శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి...

## - న్యాయవాదులను కలిసిన ఆది శ్రీనివాస్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

రానున్న ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, మీ వాడిగా ఏ పనికైనా ముందుండి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు సార్లు వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ప్రతి ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో చేజారిపోతున్నట్లు తెలిపారు. ప్రజల మద్దతు చాలా ఉందని, పక్కా లోకల్ వాడిగా నన్ను ఆదరించి ఆశీర్వదించి ఈసారి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని, మేధావులైన న్యావాదులు నాకు మద్దతు ఇచ్చి ఎక్కడికి వెళ్లినా ఆది శ్రీనివాస్ గెలుపుకు భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీటి అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్‌గౌడ్, నాగుల సత్యనారాయణ, పొత్తూరి అనిల్ కుమార్, రేగుల దేవేందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి యనక్క దివాకర్, న్యాయవాదులు సుజీవన్, నర్సింగరావు, కటకం జనార్ధన్, రజనీకాంత్, జంగం అంజయ్య, రాజ్‌కుమార్, బొడ్డు ప్రశాంత్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# పరామర్శ...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దైత మణెమ్మ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఆయన వెంట కౌన్సిలర్ నరాల శేఖర్, మారం మహేష్ తదితరులు ఉన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

జైనూర్, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉపాధ్యాయ సంఘం నాయకులు జైనూర్ తహసీల్దార్ షమీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం సమర్పించారు. పెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహక దినంగా ఉపాధ్యాయులు పాటిస్తూ తమ డిమాండ్ పరిష్కరించాలని తహసీల్దార్ ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ ప్రిసిడెంట్ జాదవ్ రమేస్ పీఆర్‌టియూ మండల అధ్యక్షులు ఈ భూమన్న ప్రధాన కార్యదర్శి ఆత్రం దత్తు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన ఇంటిస్థలాలను వారికే కేటాయించాలి ..

నడిగూడెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

దళిత పేదలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటిస్థలాలను వారికే కేటాయించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు దళిత పేదలకు ఇండ్ల నిర్మాణం నిమిత్తం ఇండ్ల స్థలాలు కేటాయించినందున రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమన్నారు. గృహలక్ష్మి కింద సదరు స్థలాల్లో ఇండ్ల నిర్మాణం చేయించి ఇవ్వాలన్నారు. ఈనెల 10వరకు మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఎం గ్రామశాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈనెల 10 నుండి 17వరకు మండల వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత ్సవాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మదార్‌సాహెబ్, సయ్యద్ హుస్సేన్, హనీఫ్, వెంకటాచారి, కాసింసాహెబ్, శ్రీకాంతాచారి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నాయకుల మట్టి సేకరణ కార్యక్రమం

జైనూర్, ప్రభాతవార్త :



రాజాధిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జి కోట్‌నాక్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు బీజేపి పార్టీ అధ్యక్షులు కోట్నాక్ దౌలత్‌రావు ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి మట్టీ నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ డిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలో ప్రతి గ్రామం నుండి మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్ ప్రకాష్ నడ్డ ఆదేశాల మేరకు నా భూమి నా దేశం ప్రచారంలో బాగంగా నేడు మట్టి నమైనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి కోట్నాక్ దౌలత్‌రావు, యువ మోర్చా జిల్లా కోశాధికారి చాహకటి గణేష్, బీజేపి ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి మిశ్రమ అమృత్‌రావు, బీజేపి మండల యువ మోర్చా అధ్యక్షులు అర్జున్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు ఉమేష్, మండల ఉపాధ్యక్షులు దిలీప్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఆత్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఆది శ్రీనివాస్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అయిల్నేని సుధాకర్‌రావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని జిల్లా కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారివెంట కోనరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, వకుళాభరణం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ ఉన్నారు.

# ధనికులకే మైనార్టీ రుణాలు ఇచ్చారని ధర్నా

జైనూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద మైనార్టీలకు మైనార్టీ బంధు ఇచ్చారని నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మైనార్టీ బంధు పథకం ద్వారా నిరుపేద మైనార్టీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు చేసి ఉండగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అధికారులు నిరుపేదలకు ఇవ్వకుండా నర్హులైన ధనికులకే మైనార్టీ పథకం సహాయం అందించాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం గతు చర్యలు తీసుకొని నిరుపేద మైనార్టీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల సహాయం అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇవ్వకుండా ధనికులకు ప్రధాన్యతిస్తూ లక్ష రూపాయలు ఎలా మంజూరు చేస్తారని ఇది అధికారుల పార్టీ నాయకుల వైఫల్యం అని వారు విమర్శించారు. ధర్నా చేస్తున్న మైనార్టీ నాయకులకు జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్, సముదాయించి విరమింప చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మైనార్టీలు పాల్గొన్నారు.



# దళితబంధు లబ్దిదారుల లిస్టుపైనభగ్గుమన్నదళితులు

## - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం నిరుపేదలైన దళితులకు దళిత బంధు పథకం ద్వార రూ.10లక్షలు లబ్దిచేకూర్చి వారిని ఆర్ధికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అమలు చేయగా మంథని మండలంలో కేవలం అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు మాత్రమే ధళితబంధు పథకాన్ని అమలు చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితులు మంథని పట్టణంలో రాస్తారోకో ఆందోళన చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళితబంధుకు అర్హులైన దళితులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్బంగా కాం గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం, మండల అద్యక్షుడు మంథని రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో దళితబంధుకు సంబంధించిన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయకుండా అధికార పార్టీ కార్యకర్తలకు నాయకులకు, ప్రజాప్రతినిదులను ఈ పథకానికి ఎంపికి చేసిందని వారు ఆరోపించారు. దళితబంధు పథకం పార్టీలకు అతీతంగా అర్హులైన వారిని ప్రభుత్వం ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. మంథని మండలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు లబ్దిదారుల లిస్టులో ఉన్నారని ఈవిషయంలో ప్రభుత్వం అసలైన లబ్దిదారులకు దళితబంధు ఇవ్వకుంటే దళితులు ప్రభుత్వంపైన తిరగబడుతారని వారు అన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలైన దళితులకు దళితబంధు అమలు అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు గురిచేస్తూ పార్టీ మారేవారికి దళితబంధు పథకాన్ని వర్తింప చేస్తున్నారని దళితబంధులో ప్రజాప్రతినిదుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. రాబోయే ఎన్కిల్లో బిఆర్ఎస్ పార్టీని మట్టికరిపించటానికి దళితులే ముందుంటారని వారు అన్నారు. దళితబంధు పథకాన్ని ఉన్నవాళ్లకే అధికార పార్టీ ప్రజాప్రతినిధులకే ఇచ్చారని నిరుపేదలైన దళితులకు రాలేదని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్ట నాయకులను తమ గ్రామాల్లోకి రానిచ్చేది లేదని దళిత మహిళలు స్పష్టం చేశారు. అనంతరం దళితనాయకులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్కాచే, జంజర్ల శేఖర్, బూడిద శంకర్, అక్కపాక సదయ్య, మద్దెల రాజయ్య, కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, రాంరాజశేఖర్, కుడుదుల వెంకన్న, జమీల్ అహ్మద్, వేల్పుల పోచం, మంథని సురేష్, పేరవేనలింగయ్య యాదవ్, పార్వతి కిరణ్, లైశెట్టి రాజుతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# దళితబంధును అడ్డుకుంటే సహించేది లేదు



మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం పారదర్శకంగా మంజూరు చేసిన దళిత బంధు పథకాన్ని అడ్డుకుంటే సహించేది లేదని మండలంలోని దళిత బందు లబ్దిదారులు శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేశారు. ఈ సందర్బంగా లబ్దిదారులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మంథని ప్రాంతంలో దళితబంధు పథకాన్ని పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేసిందని దీనిపైన కాంగ్రెస్ పార్టీవారు రాజకీయం చేస్తున్నారని వారు అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి దళితబంధుకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. దళితబంధు లబ్దిదారుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కూడ ఉన్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అనవసరంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ బిఆర్ఎస్ పార్టీపైన ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దళితబంధుకు ఎంపికైన వారందరు అర్హులేనని వారు పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి తగినవిధంగా బుద్దిచెపుతామన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు బడికెల సతీష్, కాసిపేట సమ్మయ్య, వేలు ్పల శ్రావణ్, వెంకటేశ్, పీక మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికుల కాళ్లు కడగటం కాదు కడుపు నింపే విధానం కావాలి



మంథని రూరల్ - ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఫాయి కార్మికుల కాళ్ల కడుగుతూ ఫోటోలకు ఫోజులిస్తున్నారని కాళ్ల కడిగితే సరిపోదని కడుపు నింపేవిధంగా విధానాలు ఉండాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపాలిటి ఆవరణలో ఆయన మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత కోసం అనేక సమస్యలు ఎదుర్కొంటు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని కరోనా సమయంలో ప్రజల రక్షణకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించారన్నారు. ఎమ్మెల్యే నుండి ప్రధాని వరకు సఫాయి కార్మికుల కాళ్ల కడిగి శాలువాలు కప్పారని వీటితో వారి బతుకులు మారవన్నారు. సెప్టెంబర్ నెలలో సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అద్యక్షుడు గడిపెల్లి మల్లేష్, కార్యదర్శి చిప్పకుర్తి చందు, నాయకులు సింగారపు గట్టయ్య, ఎడ్లపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రమేష్



మంథని - ప్రభాతవార్త

మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన దాడి రమేష్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. గత కొద్ది రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీలో చేరిన దాడి రమేష్ మనసు మార్చుకుని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరి తప్పుచేశానని గ్రహించి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నాని ఆయన అన్నారు. వచ్చే ఎని ్నకల్లో ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు గెలుపుకోసం కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, వేల్పుల పోచం, ఎరుకల ప్రవీణ్, మంథని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# రాఖీ పండుగకు అధికంగా ఆదాయం సాధించిన మంథని డిపో

మంథని - ప్రభాతవార్త



రాఖీ పండుగ సందర్బంగా మంథని ఆర్టీసీ డిపోలో ఒక్కరోజు అధిక లాబాలు వచ్చాయని డిఎం రాజశేఖరం తెలిపారు. రాఖీ పండుగ రోజున మంథని డిపో పరిధిలో బస్సుల్లో మహిళలు అధిక మొత్తంలో ప్రయాణం చేశారని దీనితో ఒక్క రోజులో రూ.14,87,000 ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా రాఖీ పండుగ రోజు విధులు నిర్వహించిన ఆర్టీసీ ఉద్యోగులకు శుక్రవారం డిఎం ఆధ్వర ్యంలో స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంఎఫ్ రామస్వామితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు సవరణకు ప్రత్యేక క్యాంపెయిన్

మంథని - ప్రభాతవార్త



ఓటరు నమోదుకు అదేవిధంగా సవరణలకు సెప్టెంబర్ 2, 3తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహి ంచనున్నట్లు మంథని నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి ఆర్డీవో హనుమ నాయక్ తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు నిండబోయే వారు తమ ఓటును నమోదు చేసుకోవచ్చునని ఆయ తెలిపారు. ప్రత్యేక క్యాంపెయిన్‌లో ముసాయిదా ఓటరు జాబితా బిఎల్ఓ వద్దఉంటుందన్నారు. జాబితాలో ఓటరు పేరు ఉందో లేదో ఇతర సవరణలు ఉన్న అక్కడికక్కడే పరిష్కరించుకోచ్చునని తెలిపారు. అదేవిధంగా అన్ని పోలింగ్ కే ంద్రాల వద్ద బిఎల్ఓలు తప్పని సరిగా హాజరై అవసరమైన ఫారాలు సిద్దంగా ఉంచుకోవాలన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అమృత వాటిక నిర్మాణం కోసం మట్టి సేకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆజాద్ అమృత్ మహోత్సవ్ ముగింపులో నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించేందుకు దేశంలో ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరణకు ప్రధాని మోడీ పిలుపునివ్వగా, బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో జనగామ మండలం 10వ డివిజన్ శ్రీ రామ నగర్‌లోని కోదండ రామాలయం మధు అయ్యగారు, శివాలయం శేఖర్ అయ్యగారు గృహం నుంచి మట్టి సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు వడ్డెపల్లి రాంచందర్, దుబాసి లలిత మల్లేష్, గాండ్ల ధర్మపురి, రాచకొండ కోటేశ్వర్, మిట్టపల్లి సతీష్ కుమార్, డేవిడ్‌రాజ్, సాగి కిషన్ రావు, జూపూడి అమరేందర్ రావు, మామిడి వీరేశం, బాషబోయిన వాసు, పంగ రవి, బండి రాము, కొమ్ము శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మాదాసు సుధాకర్, నూనె శ్రీకాంత్ తదితరులున్నారు.

## వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు పదకొండవ వేజ్‌బోర్డు ఏరియర్స్ సెప్టెంబర్‌లో చెల్లించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల వేజ్‌బోర్డు ఒప్పందం జరిగి మూడు నెలలు గడిచినా, 23 నెలల ఏరియర్స్ కార్మికులకు చెల్లించాల్సి ఉందని, కోల్ ఇండియా యాజమాన్యం సెప్టెంబర్ 1న అక్కడి కార్మికులకు చెల్లిస్తే, సింగరేణి యాజమాన్యం చెల్లించలేదని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు పని చేసి కష్టపడి లాభాలు తీసుకు వస్తే వాటిని యాజమాన్యం కార్మికుల వేతనాలకు, బకాయిల చెల్లింపు కోసం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వానికి దారాదత్తం చేస్తుందని ఆయన విమర్శించారు. సింగరేణి యాజమాన్యంకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 29వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉందని, ఆ బకాయిలు చెల్లించకపోవడం వల్లఏరియర్స్ చెల్లించేందుకు యాజమాన్యం వద్ద డబ్బులేదని, బ్యాంకులలో బాండ్‌లు పెట్టి అప్పు తెస్తామని కంపెనీలో బాండులు లేవని, ఉన్న బాండులు ఇది వరకే జీతాల కోసం బ్యాంక్‌లో కుదవ పెట్టారని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థను రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా వాడుకుంటూ ఆర్థికంగా దివాళా తీయించిందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సింగరేణికి వచ్చిన లాభాల్లో 35శాతం వాటా చెల్లించాలని



ఆయన డిమాండ్ చేశారు. అలవెన్సులపై అధికారులకు చెల్లించిన విధంగా ఆదాయపు పన్నును కార్మికులకు కూడా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సింగరేణి అధికారులకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు కె.స్వామి, ఆరెపల్లి పోశం, రంగు శ్రీనివాస్, మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, పెర్క మహేందర్, ఆకునూరి శంకరయ్య, ఎంఎ.గౌస్, మానాల శ్రీణివాస్, పర్లపల్లి రామస్వామి, నాగేంద్ర కుమార్, ఎం.సంపత్ తదితరులున్నారు.

## ధర్మపురి వార్త

## సాయి బాబా ఆలయం హుండీ లెక్కింపు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయ హుండీ లెక్కింపును శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి 41,660 రూపాయల ఆదాయం వచ్చినట్లు కమిటీ వారు తెలిపారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోతరాజు రవి, కమిటీ సభ్యులు దెబ్బటి వెంకటేశం, గొట్టె ప్రభాకర్, మేడిశెట్టి ప్రభాకర్, కత్తి తిరుపతి, మర్రి మల్లేశం, కత్తి తిరుపతి, చిలుముల హన్మయ్య చారి, పులి నారాయణ, పులి సత్తయ్య, ఆలయ ప్రధాన అర్చకులు రాజూరి జనార్ధన చారి తదితరులున్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ సారి ఒక్క అవకాశం ఇవ్వండి... మీ వాడిగా ఏ పనికైనా ముందుండి పని చేస్తా అసెంబ్లీ ఎన్నికలు మరో 100 రోజుల్లో జరుగనున్న నేపథ్యంలో శుక్రవారం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్‌కు వెళ్లి ఆది శ్రీనివాస్ మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గత నాలుగు సార్లు వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశాను. ప్రతి ఎన్నికల్లోనూ తక్కువ మెజారిటీతో చేజారి పోతున్నాను. ప్రజల మద్దతు చాలా ఉంది. పక్కా లోకల్ వాడిగా నన్ను ఆదరించి, ఆశీర్వదించి ఈ సారి గెలిపించాలని కోరారు. నియోజక వర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మేధావులైన న్యాయవాదులు నాకు మద్దతు ఇచ్చి ఎక్కడికి వెళ్లినా ఆది శ్రీనివాస్ గెలుపునకు భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజక వర్గంలో విద్య, వైద్యం, సాగునీటి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. నాలుగు సార్లు ఓడిపోయినా మీ వాడిగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రతీ సమస్యలోనూ పాల్పంచుకుంటున్నానని తెలిపారు. పక్కా లోకల్ అయినా దక్కా నొక్కి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ




సమావేశంలో సీనియర్ న్యాయవాదులు నెరేళ్ల తిరుమల గౌడ్, నాగుల సత్యనారాయణ, పొత్తూరి అనిల్ కుమార్, రేగుల దేవేందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు సుజీవన్, నర్సింగ రావు, కటకం జనార్ధన్, రజనీకాంత్, జంగం అంజయ్య, రాజ్‌కుమార్, బొడ్డు ప్రశాంత్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చెట్‌పల్లి జమున–కీశే గంగాధర్‌ల కూతురు ప్రణవి వివాహం నిమిత్తం రూ.10 వేలు,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే గీతా సిల్క్ హౌజ్ అధినేత కీశే. కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి పట్టుచీరను అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీభక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు సంగీత శ్రీనివాస్,కొమాకుల సుదర్శన్,జోగ మల్లేశం,మాచర్ల సామాల్ల,నటశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

### - తుమ్మ రాజేందర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

విద్యా శాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో గురువారం వరకు శాంతియుత రిలే దీక్షలు చేపట్టిన ఉద్యోగులు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ గణేష్‌కు సమర్పించి, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రాజేందర్ మాట్లాడుతూ మేనిఫెస్టో ప్రకారం సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యూలరైజ్ చేయాలని, అప్పటిలోగా మినిమం టైం స్కేల్ ఉద్యోగులకు అందించాలని, ప్రమాద బీమా 20లక్షలు మంజూరు చేయాలని, అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఇంకా పలు న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన ఇన



తహశీల్దార్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, వాటన్నింటిని అమలు చేసి ఉద్యోగుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రమాదేవి, సిఆర్‌పి రాజు, కెజిబివి ఉద్యోగి స్రవంతి, బాలమణి, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో మహాత్మా జ్యోతిభాపూలే బాలుర రెసిడెన్షియల్ కళాశాలను శుక్రవారం ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రఏర్పాటు తర్వాత 204 గురుకుల జూనియర్ కళాశాలు ఏర్పాటు చేయడం జరిగిందని,17 డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు,గురుకులాల్లో రిజర్వేషన్ వల్ల కులమత ప్రస్తావన లేకుండా అందరూ కలిసి చదివే అవకాశం కుల రహిత సహజం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.6 లక్షల మంది విద్యార్థులకు గురుకుల ద్వారా మంచి విద్య వసతి,భోజనం అందిస్తున్నామని,రాష్ట్రంలో 26 వేల పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మౌళిక సదుపాయాలు కల్పించామని,మొదటి దశలో రాష్ట్రంలో 7200 కోట్లతో 9600 పాఠశాలల్లో మన ఊరు మన బడి ద్వారా మౌళిక వసతుల కల్పన 60 శాతం మంది విద్యార్థులు ఉపయోగం అని అన్నారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కృషితోనే నేడు యావర్‌రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని,సిద్దిపేట్,సిరిసిల్ల,గజ్వేల్ తరహాలో సంజయ్‌కుమార్ నేతృత్వంలో జగిత్యాల అభివృద్ధి చేసేందుకు నిరంతర కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆర్డీవో నరసింహమూర్తి,ఆర్సీవో గౌతమ్‌రెడ్డి,ప్రిన్సిపల్ వెంకటరమణ,నాయకులు ఏళ్లా రెడ్డి,కౌన్సిలర్ లు,నాయ పాల్గొన్నారు.

## హైదరాబాద్ మహాధర్నాకు యుఎస్పీసి నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ మహాధర్నా వేదికగా తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం ఆగదని జగిత్యాల జిల్లా యుఎస్పీసి మహాధర్నాకు వెళ్లే ముందు మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా యుఎస్పీసి నాయకులు తిరుకోవెల శ్యామ్‌సుందర్,బోగ రమేష్,ఎన్నం రాంరెడ్డి,అంబటి భూమేశ్వర్,గొడుగు రఘుపతియాద ెవ్,గోవర్ధన్, రాజనర్సయ్య,రాజేంధర్‌రెడ్డి,సుధాకర్‌లు మాట్లాడుతూ పిఆర్సీ తో మధ్యంతర భృతిపై ప్రకటన లేదని,పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ స్పందన కరువైందని 317 బాధితులకు స్వంత జిల్లాలకు పంపించి న్యాయం చేయాల్సి ఉందని,కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్లు ఉన్నాయన్నారు.35 డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లావుడ్య రాజయ్య,కడారి ప్రకాష్,సంపత్,శ్రీనివాస్,మహేష్,సంతోష్,సిరిపురం శ్రీనివాస్,వొజ్జ శ్రీనివాస్,సత్యనారాయణలు ఉన్నారు.

# అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** అర్హులు ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి, రానున్న ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఓటు ప్రాముఖ్యతను, ఓటరు నమోదు, ఓటు హక్కు సద్వినియోగంపై కల్పించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టామని, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు సహకరించి, పక్కా ఓటరు జాబితా రూపకల్పనకు గాను తోడ్పడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హులు అందరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఉండాలని తెలుపుతూ, ఓటు ప్రాముఖ్యతను వివరించారు. సెప్టెంబర్ 2, 3 తేదీలలో జిలాలలోని ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతీ ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, వెబ్‌సైట్, ఓటర్స్ హెల్ప్‌లైన్, ముబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, లేని పక్షంలో తప్పనిసరిగా నూతన ఓటరుగా నమోదుచేసుకొని ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, తహశీల్దార్, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులున్నారు.

# శిక్షణ ముగించుకున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్

**- తెలంగాణలో గ్రామాలు బాగున్నాయి - పచ్చదనంతో కలకలాడుతున్నాయి**

**- గ్రామ పంచాయతీల పనితీరు ఆదర్శం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ఫౌండేషన్ ట్రైనింగ్, విద్యా, వైద్యం, ఆరోగ్యం, అగ్రికల్చర్, కల్చరల్ యాక్టివిటీస్ వీటిపై అవగాహన జగిత్యాల జిల్లాలో 05 రోజులు పర్యటించిన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ (సెంట్రల్ టీమ్) మొత్తం బృందంలో 17 మంది సభ్యులు శుక్రవారం రోజు శిక్షణ ముగించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ వారితో సమావేశం అయ్యారు.క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకున్న అంశాల గురించి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ వారికి వివరిస్తూ జగిత్యాల జిల్లా సుపరిపాలన దిశగా అభివృద్ధిని కాంక్షిస్తూ ముందుకు పోతుందని గ్రామాలలో మౌలిక వసతులు,గ్రామ పంచాయతీల పాలన ఆదర్శనీయమని,గ్రామీణ అభివృద్ధి పల్లె ప్రగతి,విలేజ్ శానిటేషన్,హరితహారం,ఉద్యానవనం,రెవెన్యూ సంబంధిత అంశాలు,మహిళా సంఘాల పనితీరు,ఆశా వర్కర్స్ ద్వారా టీకాల కార్యక్రమం,ఇంకుడు గుంతలు నిర్మాణం,పశుసంవర్థక శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు,దళితబంధు,కేసిఆర్ కిట్,కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు,కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించడం,వ్యవసాయ రంగం ప్రతి ఈ ప్రాంత సాంప్రదాయాలు కట్టుబాట్లు,ఆకర్షించాయని సంబంధిత మండలాల మండల అభివృద్ధి అధికారులు సర్పంచులు వారి సమన్వయంతో నాలుగు రోజులు పూర్తిగా శిక్షణ తీసుకున్నామని చెప్పారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ కొన్ని సూచనలు సలహాలు అందిస్తూ మీరు క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకున్న అంశాలు మీకు ఉపయోగపడుతాయన్నారు.చదువుతో పాటు క్షేత్రస్థాయిలో అన్ని అంశాల మీద అవగాహన,చాలా అవసరమని చెప్పారు.గ్రామ పంచాయతీ మల్యాల మండలం ముత్యంపేట,గొల్లపల్లి మండలం తిరుమలాపూర్,రాయికల్ మండలం ఇటిక్యాల్,కోరుట్ల మండలం నాగులపేట గ్రామాల్లో ఈ బృందం పర్యటించి గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ఫౌండేషన్ అవగాహన ఆగస్టు 28వ తేదినా ప్రారంభమైన వీరు శిక్షణ సెప్టెంబర్ 1తో పూర్తి చేసుకున్నారు.అనంతరం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ వారితో ఫోటో సెక్షన్ పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణమయ్యారు.

# గులాబీమయమైన హుజురాబాద్ నియోజకవర్గం

**- నేడు హుజురాబాద్ కు కౌశిక్ రెడ్డి రాక**

**- టికెట్ ప్రకటించిన తర్వాత మొదటిసారి హుజురాబాద్ కు యువనేత రాక**

**- హుజురాబాద్ నియోజకవర్గంలో గులాబీ జోష్**

**- కౌశిక్ కు ఘన స్వాగతానికి గులాబీ శ్రేణుల ఏర్పాట్లు**

**- ర్యాలీకి హజరుకానున్న మంత్రి గంగుల, వినోద్ కుమార్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సిఎం కేసీఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, యువనేత పాడి కౌశిక్ రెడ్డి శనివారం హుజురాబాద్ కు రానున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డికి భారీ స్వాగతం పలకడంతో పాటు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ర్యాలీ నిర్వహించేందుకు గులాబీ శ్రేణులు సమాయత్తమయ్యాయి. శనివారం మధ్యాహ్నం డిపో క్రాస్ రోడ్డు నుండి అంబేద్కర్ కూడలి వరకు పెద్ద ఎత్తున జనంతో, పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలీ వద్ద రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జరిగే ర్యాలీకి రోడ్ షో కు బిసి సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరుకానున్నారు. కౌశిక్ రెడ్డి రాక సందర్భంగా హుజురాబాద్ గులాబీమయమైంది. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి అలాగే పట్టణం నుండి పెద్ద ఎత్తున సమీకరణ చేసి కౌశిక్ రెడ్డికి ఘన స్వాగతం పలికి ర్యాలీ రోడ్ షో విజయవంతం చేసేందుకు గులాబీ శ్రేణులు సిద్ధమయ్యాయి. డప్పు చప్పుళ్ళ, కోలాటాలు, ఆటల, పాటలతో, స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున హోర్టింగ్ లు ఏర్పాటు చేశారు.



**సత్తా చాటేందుకు సిద్ధమైన గులాబీ శ్రేణులు....**

హుజురాబాద్ అభ్యర్థిగా యువనేత కౌశిక్ ను బిఆర్ఎస్ అధినేత, సిఎం కేసీఆర్ ఇటీవలే ప్రకటించారు. నిజానికి ఫిబ్రవరి 1న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించి కౌశిక్ రెడ్డి అభ్యర్థిగా ప్రకటించి ఈసారి బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ తో పాటు మండలి విప్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కౌశిక్ ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటున్నారు. అలాగే పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ వారిలో ఉత్సాహం నింపుతున్నారు. ఈసారి హుజురాబాద్ పై గులాబీ జెండా ఎగరేసి తమ సత్తా చాటాలని గులాబీ శ్రేణులు ఉవ్విల్లూరుతున్నాయి ఏది ఏమైనా హుజురాబాద్ టికెట్ ప్రకటించిన తర్వాత మొదటిసారి యువనేత, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, అలాగే మంత్రి గంగుల కమలాకర్, బోయినపల్లి వినోద్ కుమార్ వస్తున్న సందర్భంగా గులాబీ శ్రేణుల్లో పండగ వాతావరణం నెలకొంది. ఇదే ఉత్సాహంతో ఎన్నికల ప్రచారం ప్రారంభించి హుజురాబాద్ పార్టీ కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. కథనోత్సాహంతో కదం తొక్కుతున్నారు. హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయడానికి పార్టీ శ్రేణులు అభిమానులు ఉర్రూతలూగుతున్నారు.

# సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటరు ప్రత్యేక క్యాంప్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని వినియోగించుకొని ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, అలాగే వెబ్ సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ ముబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చేసుకోవాలని, పేరు లేని పక్షంలో ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సవరణలు అవసరమైతే ఫారం 8 నింపి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు.

# వజ్రోత్సవాల ముగింపులో పాల్గొన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# అల్ఫోర్స్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త :** దశవతారాలలో శ్రీకృష్ణుడు ఒకటి అని యావత్ జగత్తుకు ధర్మరక్షకుడిగా వ్యవహరిస్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్టలో పండుగ వాతావరణం తలపించే విధంగా నిర్వహిస్తున్నటువంటి ఆల్ఫోర్స్ ఉట్టి ఉత్సవ్ పేరుతో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోత్తంగా వేదమంత్రాల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. శ్రీకృష్ణాష్టమి చాలా విశిష్టమైన చరిత్ర గలదని తెలుపుతూ శ్రీకృష్ణుడు తల్లిప్రేమ నిర్వచనంగా ప్రేమ ఆప్యాయతకు ప్రతిబింబం అని చెప్పారు. శ్రీ కృష్ణుని చేష్టలు చాలా ఆలోచింపజేసే విధంగా ఉంటాయని, ఆనందాన్ని వెదజల్లుతాయని తెలుపుతూ శ్రీకృష్ణ జన్మవృత్తాంతం చాలా కీలకమైన ఘట్టమని చెప్పారు. విశేషంగా ధర్మ పోరాటానికి శ్రీకృష్ణుడు చేసిన కృషి నేటికి నిదర్శనం అని తెలిపారు. వారి చరిత్ర ఆధారంగా రచించిన శ్రీమథ్‌భగీవద్గీత పఠించడం వలన పలు రోగాల నుండి విముక్తి పొందుతామని పేర్కొన్నారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం పఠించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ అందులో శ్లోకాలు, అర్థాలు తెలుసుకున్నట్లయితే ఎన్నో అడ్డంకులు తొలగిపోతాయని సుఖంగా జీవిస్తామని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన హేమ్ ముకుందా .. మేరా ముకుందా, రాధే .. రాధే .. బోలో రాధే .. క్రిష్ణ నృత్యాలు, ప్రత్యేకంగా వెన్నెదొంగ కృష్ణుడు - వచ్చాడే మా వైపు నాటిక చాలా ఆత్యంతం ఆకట్టుకోవడమే కాకుండా విద్యార్థులు ఆలపించినటువంటి శ్రీకృష్ణ లీలామృతం గేయం అలరించింది. పాఠశాలలో ఏర్పాటుచేసినటువంటి సాంప్రదాయ ఉట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉట్టి వేడుకల్లో చాలా ఉత్సహాన్ని ప్రదర్శించి ఉట్టిని కొట్టారు. సుమారు 150 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.